

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 23 అక్టోబర్ 2024 12 పేజీలు


### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుని

# దారుణ హత్య

సూర్య జగిత్యాల



- మృతుడు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు
- గంగారెడ్డి హత్యపై జీవన్ రెడ్డి ఆగ్రహం
- పార్టీలో కొనసాగలేనని ఉద్వేగం
- ఘటనపై ఆరా తీసిన టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్
- పోలీసుల అదుపులో నిందితుడు
- హత్యను ఖండించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ 2లో..





### సింగరేణి ఓసీపీ-1

# ప్రాజెక్టు @ 50 ఏళ్ళు

సూర్య, సెంటినరీ కాలనీ

- గోల్డెన్ జూబ్లీ ఫంక్షన్‌కు సన్నాహాలు
- 676 లక్షల బొగ్గు.. 3534 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి తీసి రికార్డు 6లో..
- ప్రాజెక్టు విస్తరణకు రంగం సిద్ధం

### పాలకుల నిర్లక్ష్యం..

# అధికారుల అలసత్వం

- రాయికల్ పెద్ద చెరువుకు పడిన గండ్లు
- పట్టించుకోని పాలకులు, అధికారులు
- ఆందోళనలో రైతాంగం, ఇరు గ్రామాల ప్రజలు

2లో..



సూర్య రాయికల్

రాయికల్ పట్టణంలో ఇరు గ్రామాల ప్రజలకు, రైతులకు కల్పతరువుగా ఉన్న పెద్ద చెరువు వర్షాకాలంలో పడిన భారీ వర్షాలకు, వరదలకు పెద్ద ఎత్తున గండ్లు పడి,కట్ట పూర్తిగా నాణ్యత లోపించి కూలడానికి సిద్ధంగా తయారయ్యి,అటు రైతాంగానికి ఇటు ఇరు గ్రామాల ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నది.పాలకుల, అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎవరు పట్టించుకోవడంలేదని ఇరు గ్రామాల రైతాంగం ఆందోళన చెందుతున్న వైనంపై ప్రత్యేక కథనం ఇది.

### మాజీ మంత్రి,ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌కు

# మాతృ వియోగం





సూర్య కరీంనగర్ ప్రతినిధి

మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాతృమూర్తి గంగుల నర్సమ్మ మంగళవారం ఉదయం పరమపదించారు. ఈ సంధర్భంగా పలువురు నాయకులు ఆమె భౌతిక కాయానికి నివాళులు అర్పించారు.




# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుని దారుణ హత్య

**సూర్య జగిత్యాల**

జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ గ్రామ మాజీ ఎంపిటిసి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారు గంగరెడ్డి (58) దారుణ హత్యకు గురయ్యాడు. మంగళవారం తెల్లవారుజామున వాకింగ్ ముగించుకుని ఇంటికి వెళ్తుండగా ఇదే గ్రామానికి చెందిన సంతోష్ అనే యువకుడు కారుతో ఢీ కొట్టి కింద పడిపోయిన గంగారెడ్డిని కత్తితో విచక్షణా రహితంగా పొడిచి పారిపోయాడు. తీవ్ర గాయాలైన గంగారెడ్డిని చికిత్స నిమిత్తం జగిత్యాలకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. అయితే పాత కక్షలతోనే ఈ హత్య జరిగిందని గ్రామంలో చర్చ జరుగుతుంది. కాగా మృతుడు గంగారెడ్డి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి ప్రధాన అనుచరుడు. తన సన్నిహితుడు హత్యకు గురైన విషయం తెలుసుకున్న జీవన్ రెడ్డి జీర్ణించుకోలేకపోయారు.

**పార్టీ ఫిరాయింపులతోనే హత్య....ఎమ్మెల్సీ**

కాంగ్రెస్ లీడర్ మారు గంగారెడ్డి మర్డర్ జిల్లాలో సంచలనంగా మారింది. పార్టీ ఫిరాయింపుదారుల కుట్ర వల్లనే ఈ మర్డర్ జరిగిందని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ నాయకులకు జిల్లాలో రక్షణ లేదని గంగారెడ్డి ని చంపితే తనను చంపినట్లుగానే భావిస్తున్నానని అన్నారు. గత మూడు నెలలుగా కాంగ్రెస్ లో అవమానాలతో



పాటు మానసిక క్షోభకు గురవుతున్నట్లుగా తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా 10 నియోజకవర్గాలలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకున్నారని సొంత పార్టీపై ఘాటుగా స్పందించారు. కాంగ్రెస్ ముసుగులో బిఆర్ఎస్ నాయకులు హత్యలను చేపిస్తున్నట్లు విమర్శించారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి ఫోన్ చేసిన పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. నాలుగు దశాబ్దాలుగా పార్టీ కోసం పని చేస్తే మంచి బహుమతి ఇచ్చారంటూ క్షమించండి ఇక నేను పార్టీలో కొనసాగలేనని జీవన్ రెడ్డి మధ్యలోనే కాల్ కట్ చేశారు. మరోవైపు విప్ లక్ష్మణ్ కుమార్ తో నీకో దండం నీ పార్టీ కో దండం ఇకపై ఏదైనా స్వచ్ఛంద సంస్థ పెట్టుకుని ప్రజలకు సేవ చేస్తాను పార్టీలో అవమానాలను భరిస్తూ ఉండలేను అంటూ ఆవేదన చెందారు.

**నిందితులను కఠినంగా శిక్షించాలి.... ఎమ్మెల్యే**

గంగారెడ్డి హత్యను జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. నియోజకవర్గ అభివృద్ధి ఆశించే కాంగ్రెస్ లో చేరానని హత్యా రాజకీయాలను ముమ్మాటికి ప్రోత్సహించనని ఎమ్మెల్యే అన్నారు. కొందరు కావాలని ఈ హత్యను రాజకీయం చేయడం బాధాకరమని అన్నారు. హత్య వెనుక ఉన్న నిందితులను వారికి సహకరించిన వారిని కఠినంగా శిక్షించాలని జిల్లా ఎస్పీని కోరినట్లుగా ఎమ్మెల్యే తెలిపారు.

**పోలీసుల అదుపులో నిందితుడు.??**

గంగారెడ్డిని జాబితాపూర్ గ్రామానికే చెందిన సంతోష్ గౌడ్ అనే యువకుడు హత్య చేసినట్లుగా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికే పోలీసులు నిందితుడుని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లుగా విశ్వసనీయంగా తెలిసింది. భూ వివాదాలు, పాత కక్ష్యల నేపథ్యంలోనే హత్య జరిగినట్లుగా గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

**ఎమ్మెల్యే ఇంటి ఎదుట భారీ బందోబస్తు**

జగిత్యాల రూరల్ మండలం జాబితా పూర్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మారు గంగా రెడ్డి మంగళవారం దారుణ హత్యకు గురైన నేపథ్యంలో పోలీసులు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ఇంటి ఎదుట భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా నిఘా పెట్టారు.

# పాలకుల నిర్లక్ష్యం.. అధికారుల అలసత్వం

**సూర్య రాయికల్**

రాయికల్ పట్టణంలోని పెద్ద చెరువు ఇటు రాయికల్ ఆటో చర్ల కొండాపూర్ గ్రామాల ప్రజలకు అటు పంటలకు ఎటు వ్యవసాయ రంగానికి కల్పతరువుగా ఉన్నది. కాగా గతంలో మిషన్ కాకతీయ ద్వారా చేపట్టిన పనుల్లో నాణ్యత లోపించడం వల్ల ఈ వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాలకు పెద్ద చెరువు కట్ట,పెద్ద ఎత్తున గండ్లు పడి ఏ రోజున కోల్పోతుందో నన్న ఆందోళనలో రైతాంగం ఉన్నది.గత ప్రభుత్వ హయాంలో ఎస్ ఆర్ ఎస్ పి డి.53 కెనాల్ అనుసంధానం చేయడంతో, రైతులు సంతోషం వ్యక్తం చేశారని,కానీ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కట్ట పూర్తిగా దెబ్బతిని భారీ ఎత్తున గండ్లు పడడంతో,చెరువు ఏ క్షణాన నింపిన కట్ట కృంగిపోయి కూలడానికి సిద్ధంగా ఉన్నదని రైతులు,ఇరు గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గతంలో కురిసిన విధంగా అకాల వర్షాలు కురిసి,పెద్ద ఎత్తున వరదలు వస్తే అటు వ్యవసాయ రంగానికి,ఇటు ఇరు గ్రామాల ప్రజల పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నారు.రాయికల్ నుండి తరచూ కట్టపై నుంచి చర్ల కొండాపూర్ గ్రామానికి ఆటోలపై, ద్విచక్ర వాహనాలపై రాకపోకలు కొనసాగించే వాళ్ళమని,కానీ చెరువుకు గండ్లు పడడంతో తరచూ ప్రమాదాలకు గురికావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటునా న్నరని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కట్ట నాణ్యత లోపించి పెద్ద ఎత్తున గండ్లు పడ్డ విషయాన్ని సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ,వారు పట్టించుకోవడంలేదని,కట్ట తెగిపోతే ఎవరు బాధ్యత వహించాలని రైతాంగం ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు స్పందించి,కట్ట మరమ్మత్తు పనులు త్వరిత గతిన చేపట్టాలని,లేనియెడల రైతాంగం పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరిస్తున్నారు.

**అధికారులు స్పందించి మరమ్మతు చర్యలు చేపట్టాలి.**

**- ఆర్మూరి లక్ష్మీనారాయణ మాజీ సర్పంచ్(చర్ల కొండాపూర్).**

భారీ వర్షాలకు చెరువు పెద్ద ఎత్తున గండ్లు పడి కూలడానికి సిద్ధంగా ఉన్నది,అధికారులు వెంటనే స్పందించి తక్షణమే మరమ్మతు చర్యలు చేపట్టాలి. చెరువు కట్ట పెద్ద ఎత్తున గండ్లు పడడంతో చర్ల కొండాపూర్ గ్రామ వాసులకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.అలాగే ఏ క్షణాన కట్ట కూలిపోతుందోనని భయంగా ఉన్నారు.కాబట్టి అధికారులు స్పందించి,గండ్లు వెంటనే పూడ్చివేయాలి.

# మాదకద్రవ్య వ్యసనం, మాదకద్రవ్య దుర్వినియోగంపై అవగాహన కార్యక్రమం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మై భారత్ – నెహ్రూ యువ కేంద్ర కరీంనగర్ ఆధ్వర్యంలో మంగళవారం నెహ్రూ యువ కేంద్ర కరీంనగర్ కార్యాలయంలో మాదకద్రవ్య వ్యసనం, మాదకద్రవ్య దుర్వినియోగంపై అవగాహన, విద్యా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి శ్రీనివాస్ ఎక్సైజ్ సూపర్డెంట్ కరీంనగర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు వాడడం అనేది ప్రపంచవ్యాప్తంగా ఎదుర్కొంటున్నటువంటి సమస్య అని అందులో మన దేశం కూడా ఉందని ఇది చాలా ప్రమాదకరమైన అంశమని యువత దీనికి అట్రాక్టివ్ అవుతున్నారని తద్వారా తమ యొక్క భవిష్యత్తు పాడవుతుందని, నేటి యువత ఈ అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు, డ్రగ్స్ వినియోగంలో యువత శాతం ఎక్కువగా ఉంటుందని అలాంటి వారితో దూరంగా ఉండాలని, డ్రగ్స్ తీసుకునేటువంటి వారి యొక్క మానసిక స్థితి సరిగ్గా ఉండదని అలాంటప్పుడు



వివిధ నేరాలకు పాల్పడే అవకాశం కూడా ఉంటుందని అన్నారు. ఎవరైనా వాడుతున్నట్లయితే మా యొక్క టోల్ ఫ్రీ నెంబర్ కు తెలియజేయాలని ఎక్సైజ్ సూపర్డెంట్ తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్ నాగార్జున , శ్రీనివాస్ జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్, ఎం వెంకట్ రాంబాబు డిస్టిక్ యూత్ ఆఫీసర్ నెహ్రూ యువ కేంద్ర, రాములు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్, రాబర్ట్ సబ్ ఇన్స్పెక్టర్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్, బి రవీందర్ నెహ్రూ యువ కేంద్ర సహాయకులు, సంపత్ డిస్టిక్ కో ఆర్డినేటర్ చైల్డ్ హెల్ప్ లైన్, మాలతి, నిషా మూర్తి భారత్ ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ సైకాలజిస్ట్ జక్కని రాజు మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత ఈరోజు ఎదుర్కొంటున్నటువంటి వివిధ మానసిక సమస్యల గూర్చి, నివారణ రూపాయల గూర్చి, వారి యొక్క వ్యక్తిగత అభివృద్ధి, గోలు రీచ్ కావడానికి సంబంధించిన అంశాల గూర్చి, యువత దురాలవాట్లను ఏ విధంగా మానుకోవాలో, అదేవిధంగా భవిష్యత్తులో అనుకున్నది సాధించాలంటే ఏ విధమైన అలవాట్లను కలిగి ఉండాలని, సమయం యొక్క ప్రాధాన్యత గూర్చి సమయాన్ని ఏ విధంగా ఉపయోగించుకోవాలో వివిధ రకాల ఎగ్జాంపుల్స్ తో వివరించడం జరిగింది. సందర్భంగా 60 మంది యువకులు డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ అనంతరం వాల్ పోస్టర్స్ ను కూడా అతిథుల చేత విడుదల చేయడం చేయడం జరిగింది.

# కొనుగోలు కేంద్రాల్లోనే పంట విక్రయించాలి

**- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్యమల్యాల..**



రైతులు వరి ధాన్యమును ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొను గోలు కేంద్రాల్లో నే విక్రయించి మద్దతు ధర పొందాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం రైతులకు సూచించారు మంగళవారం మల్యాల మండలంలోని రామన్నపేట ముత్యంపేట తాటిపల్లి బల్వంతపూర్ గ్రామాలలో ఐకెపి పిఏసిఎస్ ఏఎంసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే సత్యం ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలు కు 2320 బి గ్రేడ్ ధాన్యానికి 2300 ప్రభుత్వం రైతులకు అందిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ తహశీల్దార్ మునీందర్ ఎంపీడీవో స్వాతి మాజీ ఎంపీపీ లు దారం ఆది రెడ్డి కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షులు దొంగ ఆనంద రెడ్డి సింగల్ విండో చైర్మన్ ముత్యాల రామ్ లింగారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు వెల్మ లక్ష్మారెడ్డి నేరెళ్ల సతీష్ రెడ్డి కంచర్ల లక్ష్మణ్ చారి ముత్యాల నర్సింహారెడ్డి శనిగారపు తిరుపతి దిండు ప్రవీణ్ కుమార్ మ్యాక లక్ష్మణ్ తాళ్ల హరినాథ్ కట్కం వినయ్ దూడం రామాంజనేయులు గుర్రం వెంకన్న గౌడ్ నక్క అనిల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు



# సైన్స్ మ్యూజియం పనులు వేగవంతం చేయండి

**- కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

సైన్స్ మ్యూజియం పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సైన్స్ మ్యూజియంను అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మ్యూజియంలోని గదుల్లో మైనర్ రిపేర్లు, పెండింగ్ పనులు పూర్తి చేయాలన్నారు. సోలార్ వ్యవస్థ నమూనా మాదిరి ఒక గదిని రూపొందించాలన్నారు. బయో లిమినస్ గదిని ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. డైనోసార్ బొమ్మను ఖాళీ స్థలంలోకి తరలించాలన్నారు. అనంతరం గదుల డిజైన్లపై ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, పంచాయతీరాజ్ ఈ ఈ చంద్రశేఖర్, తదితరులు ఉన్నారు.

**డీఐఈఓ కార్యాలయం సందర్శన..**

జిల్లా కేంద్రంలోని డీఐఈఓ కార్యాలయాన్ని కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఖాళీగా ఉన్న భవనాల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఐఈఓ జగన్మోహన్ రెడ్డి, ఏవో సుధాకర్ , సూపరింటెండెంట్ బల్వీర్ సింగ్, తదితరులు ఉన్నారు

# రాష్ట్ర వాలీబాల్ చాంపియన్షిప్ పోటీలకు సెయింట్ పాల్స్ పాఠశాల విద్యార్థి ఎంపిక

**సూర్య కరీంనగర్ టౌన్**



స్థానిక వావిలాలపల్లిలో సెయింట్ పాల్స్ పాఠశాలలోని 10వ తరగతి చదువుతున్న పి.ప్రనిక్ రతన్ అనే విద్యార్థి రాష్ట్ర వాలీబాల్ చాంపియన్షిప్ పోటీలకు ఎంపికయ్యాడు . ఈ నెల 27వ తేది రోజు జరిగే వాలీబాల్ పోటీల్లో ఎస్.జి.ఎఫ్ కరీంనగర్ జిల్లా జట్టుకు ఆడనున్నాడని పాఠశాల చైర్మన్ రాజ్ కుమార్, ప్రిన్సిపాల్ లీన ప్రియదర్శిని అభినందించారు.

# ఆయిల్ ఫామ్ సాగు పై రైతులకు అవగాహన

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలో ఆయిల్ ఫామ్ సాగు పై రైతులకు మంగళవారం జిల్లా హార్టికల్చర్ అధికారి కమలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు లో జిల్లా హార్టికల్చర్ అధికారి కమలాకర్ రెడ్డి, లోహియా కంపెనీ సిఈఓ సిద్ధాంత్, లోహియ కంపెనీ మేనేజర్ కి. భరత్, లోహియ కంపెనీ సిబ్బంది, హార్టికల్చర్ అధికారి మంజువని, ఏఓ గణేష్, ఏఈఓ లు సంగీత, గౌతమి, వీణవంక మండల రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా హార్టికల్చర్ అధికారి కమలాకర్ రెడ్డి రైతులకు ఆయిల్ ఫామ్ పంట సాగు విధానం , రైతులకు కలిగే లాభాలు గురించి తెలియజేశారు.

# రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యం డబ్బులు

## - త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలి - ఎమ్మెల్యే సంజయ్

**సూర్య -కోరుట్ల రూరల్**

మండలంలోని నాగులపేట, సంగెం వెంకటాపూర్, మోహన్ రావు, పేట్ చిన్న మెట్ పల్లి ,మాదాపూర్, పైడుమడుగు ,జోగిన్ పలి, ఐలాపూర్, ధర్మారం, గ్రామాలలో శాసనసభ్యులు కల్వకుంట్ల సంజయ్, ఐకేపి ఎసీఎస్ వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభిం చారు రైతులు కొనుగోలు కేంద్రాలను ఉపయోగించు కోవాలనిరైతుల శ్రేయస్సు లక్ష్యమని రైతులకు అన్ని విధాల అండగా ఉండి రైతులు పండించిన పంటలు ఐకేపిసెంటర్ లలోతిసుకువచి



ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధరకు అమ్మాలని ఎమ్మెల్యే అన్నారు రైతుల మస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ఉపయోగకరమైన రైతుబంధు అందించి రైతు ప్రభుత్వంగా నిలచి రైతులను ఆదరించిందని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు తీరని అన్యాయం చేస్తుందని రైతుబంధు తీసి రైతు భీమా ఇస్తామని చెప్పి రైతులకు మాయ మాటలు చెప్పి మోసం చేశారని ఎమ్మెల్యే సంజయ్అన్నారు. రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిన డబ్బులు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాల ని ఎంఎల్ఏ అన్నారు. ఈకార్యక్రమంలో డీసీఎస్ నాయకులు సర్పంచులు ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, బారాస, నాయకులు గ్రామ కార్యదర్శులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం

## - ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి

**సూర్య జగిత్యాల అర్బన్**

తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయడానికి నిధులు ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే విద్యార్థులు చదువుకునేది ఎట్లా అని, ఫీజు బకాయిల విడుదల పై అనాడు రేవంత్ రెడ్డి చెప్పింది ఏంది నేడు చేస్తున్న జాప్యం ఏంటని ఫీజు బకాయిలను 27లోపు విడుదల చేయకపోతే చలో ఇందిరాపార్క్ నిర్వహిస్తామని వేలాది మంది విద్యార్థులతో హైదరాబాద్ దిగ్బంధనం చేస్తామని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్ జగిత్యాల జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం చలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించడం జరిగింద .విద్యార్థులు ర్యాలీగా కలెక్టరేట్ కి వెళ్ళగా అక్కడ పోలీసులు అడ్డుకోవడంతో గేటు ముందు బైఠాయించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి




మణికంఠ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత మూడు విద్యాసంవత్సరాల నుండి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిల విడుదల లేక విద్యార్థులు వారి తల్లిదండ్రుల ఇబ్బందులు, సిబ్బందికి జీతాలు ఇవ్వలేక భవన కిరాయిలు చెల్లించలేక ప్రైవేట్ డిగ్రీ,పీజీ ఇంజనీరింగ్ ఫార్మసీ కళాశాలల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూన్నాయన్నారు. గత మూడు సంవత్సరాల నుండి ఫీజుబకాయిలు విడుదల కాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు నాలుగు రోజులు బంద్ చేసిన ప్రభుత్వం విడుదల చేయకుండా పెడచెవిన పెట్టడం సిగ్గు చేటన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఫీజు బకాయిల విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేస్తుంది అని మాట్లాడి కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఫీజు బకాయిలు మొత్తం ఒకే సారి విడుదల చేస్తామని చెప్పిన ఆనాటి పీసీసీ అధ్య క్షుడు , నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి పది నెలలు కావస్తున్న ఇప్పటికీ ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిల విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. బకాయిలు మొత్తం ఒకే సారి విడుదల చేయాలని లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఫీజు బకాయిల విడుదల అయ్యే వరకు పెద్ద ఎత్తున ఉద్యమి స్తామని చలో సచివాలయం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా కార్యదర్శి అక్రమ్ మాలిక్, ఉపాధ్యక్షులు బచ్చల రమేష్, జిల్లా సహాయ కార్యదర్శి మచ్చ నితిన్, ఉపాధ్యక్షులు సహాయ కార్యదర్శి మంద రాకేష్, కౌన్సిల్ సభ్యులు వివిధ మండల కార్యదర్శులు అధ్యక్షులు రాజేష్,పొన్నం వేణు, అంకటి ప్రణయ్, నరేష్ ,ఫర్హాన్ అరవింద్, సోహైల్ ఆసిఫ్ గర్ల్స్ నాగలక్ష్మి సౌమ్య శిరీష ఫర్హాన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గంగారెడ్డి కుటుంబానికి అండగా ఉంటాం

## - ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్

## - ఎస్సై నిర్లక్ష్యం వల్లే గంగారెడ్డి హత్య ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**సూర్య జగిత్యాల**

హత్యకు గురైన కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎంపిటిసి మారు గంగారెడ్డి కుటుంబానికి కాంగ్రెసు పార్టీ అండగా ఉంటుందని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు. గంగారెడ్డి హత్యకు గురైన విషయాన్ని తెలుసుకున్న లక్ష్మన్ కుమార్ నియోజకవర్గంలో తన పర్యటనను రద్దు చేసుకుని హుటాహుటిన జగిత్యాలకు చేరుకుని జీవన్ రెడ్డితో కలిసి పోస్ట్ మార్టం గదిలో ఉన్న గంగారెడ్డి మృతదేహాన్ని చూసి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని కాంగ్రెస్ మీకు అండగా ఉంటు ందని భరోసా కల్పించారు.మృతుడు గంగారెడ్డి ని క్రిమినల్ చంపు తానని పోస్టులు పెట్టిన చర్యలు తీసుకోవాలని జగిత్యాల రూరల్ ఎస్సైకి వివరించిన అతనిపై చర్యలు తీసుకోకపోవడంతోనే ఈ దారుణం జరిగిందని ,చాలా బాధాకరమని పేర్కొన్నారు. కాంగ్రెసు కార్యకర్త హత్యకు గురికావ డాన్ని ఎమ్మె ల్సీ జీవన్ రెడ్డి జీర్ణించుకోలేకపోతున్నారని ఆయన ఆవేదనను అర్థం చేసు కున్నానని విప్ వివరించారు. కాంగ్రెసు కార్యకర్తలు భయపడా ల్సిన అవ సరంలేదని పార్టీ అండగా నిలుస్తున్నదన్నారు. గంగారెడ్డిని చంపుతా నని బహిరంగంగా నిందితుడు పేర్కొన్నప్పటికి రూరల్ ఎస్సై పట్టించు కోకుం డా నిర్లక్ష్యం చేయడం వల్లే ఇంత దారుణం జరిగిందని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. నిందితుడిగా అనుమానిస్తున్న వ్యక్తి రెండు రోజుల క్రితం జగిత్యాల రూరల్ ఎస్సైతో మాట్లాడినట్లు మాకు సమాచారం ఉందని ఎస్సై కాల్ డేటా పరిశీలిచాలని పోలీసులను జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. హత్య వెనుక ఎంత పెద్దవారున్న చర్యలు తీసుకోవాలని ,ఈ విషయమై ఇంటెలిజెన్స్ ఐజి,డిఐజి ల కు పిర్యాదు చేస్తానని ఎమ్మెల్సీ చెప్పారు. టీపీసీసీ అధ్యక్షులు, సీఎం సలహాదారుడి దృష్టికి తీసుకెళ్లానని స్పష్టం చేశారు.

# ఎమ్మెల్సీ ఓటర్ నమోదుపై అవగాహన

**సూర్య జగిత్యాల టౌన్**

పట్టభద్రులైన ప్రతి ఒక్కరూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కోసం ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలని సీనియర్ సిటీజేన్స్, పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి ,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్



పిలుపునిచ్చారు. ఆదిలాబాద్, నిజామా బాద్, కరీంనగర్,మెదక్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు నమోదుకు సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్స్ అసోసియేషన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన సమావేశం నిర్వహించారు. జిల్లా తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్, తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులతో హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కువినియోగించుకున్న వారు సైతం మళ్లీ ఓటర్ గా నమోదు చేసుకోవాలన్నారు.వచ్చే నెల 6 వరకు గడువు ఉందని,2021 నవంబర్ వరకు డిగ్రీ పూర్తి చేసిన వారు గ్రాడ్యుయేట్ ఓటర్ గా నమోదుకి అర్హులన్నారు.నమోదు కోసం డిగ్రీ మెమో,ప్రొవిజనల్ సర్టిఫికెట్, ఆధార్ ఓటర్ ఐ.డి.,ఈ మెయిల్ ఐ.డి,ఫోన్ నెంబర్,పాస్ పోర్ట్ సైజ్ ఫోటో అవసర మన్నారు.తమ పేన్షనర్స్,సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ల సభ్యులకు తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆన్ లైన్ ద్వారా నమోదుకు సూచిస్తూ తగు చర్యలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్,ె ఎన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడుహరి ఆశోక్ కుమార్, ఉపాధ్య క్షుడు వెల్మల ప్రకాష్ రావు సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్,భోజి రెడ్డి సీనియర్ సిటీ జేన్స్,పెన్షనర్స్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఐ కే పీ సెంటర్ లలో రైతులకు ఏటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలి

**సూర్య మేడిపల్లి/బీమారం**

బిఆరబెట్టిన ధాన్యాన్ని తేమశాతం చూసి కొనుగోలు చేయాలిబిజిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ బిమేడిపల్లి మండలంలోని మేడిపల్లి,కాచారం. బీమారం మండలంలోని దేశాయిపేట్, గోవిం



దారం గ్రామాలలో ఐ కే పీ,ఫాక్స్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం రోజు జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ సందర్శించి పరిశీలి ంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఏటువంటి ఇబ్బందులు కలుగకుండా త్రాగునీరు వంటి వసతులు కల్పించాలని సూచించారు.ఆధార్, పట్టా పాస్ బుక్ వంటి వివరాలను కేంద్రంలో పెట్టాలని సూచించారు.అనంతరం ఆరబోసిన వరి ధాన్యం యొక్క తేమశాతం పరిశీలించారు.కొనుగోలు కేంద్రాలలో రైతులకు సరిపడా గిన్ని సంచులు,ప్యాడీ క్లీనింగ్ మిషన్లను అందుబాటులో ఉంచాలని, వర్షా కాలం అయినందున వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున సెంటర్ లలో వరి ధాన్యం తడవకుండా టార్పలిన్ లను అందుబట్లలో ఉంచి వరి ధాన్యం తడవకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి అని తెలిపారు.రైతులకు ఏటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీ ఆర్ డీ ఏ మదన్ మోహన్,అడిషనల్ డీ ఆర్ డీ ఏ చరణ్ దాస్,డీ ఎం జితేందర్,డీ సీ ఎస్ ఓజితేందర్ రెడ్డి,మేడిపల్లి తహసీల్దార్ వసంత, బీమారం తహసీల్దార్ రవికిరణ్,ఎంపిడిఓ పద్మావతి సంభందిత అధికారుల పాల్గొన్నారు.

# పాఠశాలకు స్మార్ట్ టీవీ బహూకరణ

**సూర్య బీర్పూర్**

బీర్పూర్ మండలం, తాళ్ళదర్మారం ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుడు డా. గొల్లపెల్లి గణేశ్ విజ్ఞప్తి మేరకు ధర్మపురికి చెందిన దాతలు అందించిన 25 వేల రూపాయల ఆర్థిక సహ



కారంతో కొనుగోలు చేసిన స్మార్ట్ టీవీని విద్యాధికారి సిరుప నాగభూషణం, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి చేతుల మీదుగా తాళ్ళ ధర్మారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దొనకంటి రజితకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సిరుప నాగభూషణం, తుంగుర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, స్టూడెంట్ అడాప్షన్ ప్రోగ్రాం కన్వీనర్ డా. గొల్లపెల్లి గణేశ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రజిత, మండల అధ్యక్షులు సంగ కుమార స్వామి, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని చేస్తున్న పాదయాత్రకు మద్దతు

## - ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్

**సూర్య- కోరుట్ల**

తెలంగాణ కల సాకారం చేసుకునేం దుకు జరిగిన పోరాటంలో ఉద్యమ కారుల పాత్ర మరవలేనిదని ఎంతో



మంది ప్రాణ త్యాగాలు, అరెస్టులు, లాఠీచార్జీలు, దాడులు, జైలు జీవితాలను సైతం ఎదిరించి కొట్లాడి ప్రత్యేక రాష్ట్రం సాధించిన ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నేరవేర్చాలని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఓయూ నేత, న్యాయవాది దాసర్ల శ్రీశైలం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అదిలాబాద్ నుండి హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ వరకు చేస్తున్న పాదయాత్రకు పేట భాస్కర్ మద్దతు తెలిపారు. ఈసందర్భంగా పేట భాస్కర్ మాట్లాడుతూ ఈనెల15 నుండి 29 వరకు దాసర్ల శ్రీశైలం చేస్తున్న పాదయాత్ర అభినందనీయమని ఉద్యమకారుల పక్షాన గళం విప్పి చేస్తున్న త్యాగం వృథా పోదన్నారు. ఈకార్యక్రమంలో ఉద్యమ నాయకులు కృష్ణ ముదిరాజ్, కేతురి శివన్న, గుండెటి రవి, శాలివాహన బాలచందర్, పద్మ నరేష్, శ్రీనివాసులు, పెందురి మారుతి, మామిళ్ల లక్ష్మణ్, పాలకొండ దత్తు,అత్రం వినోద్, దాసరి విల్సాస్, దుర్గం జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# పెద్దపల్లి
బుధవారం 23 అక్టోబర్ 2024



## సింగరేణి ఓపెన్ కాస్ట్ గనులకు ప్రతిష్టాత్మక ఫైవ్ స్టార్ రేటింగ్

### - కేంద్ర బొగ్గు శాఖ మంత్రి నుంచి అవార్డులను అందుకున్న సీఎండీ ఎన్.బలరాం
### - రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అభినందనలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

దేశంలోని ప్రభుత్వ, ప్రైవేటు రంగ బొగ్గు ఉత్పత్తి కంపెనీలలో గల ప్రమాద రహిత గనులకు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వారు ప్రతి ఏడాది అందజేస్తున్న ఫైవ్ స్టార్ అత్యుత్తమ గనుల అవార్డుకు ఈసారి సింగరేణి నుంచి రామగుండం-3 ఏరియాలోని ఓసి-1 (ఎక్స్ టెన్షన్ ఫేజ్-2) గని, ఇల్లందు ఏరియాలోని జవహర్ ఖని ఓపెన్ కాస్ట్ గని ఎంపికయ్యాయి. సోమవారం రాత్రి 8 గంటలకు న్యూఢిల్లీలోని స్కోప్ కన్వెన్షన్ సెంటర్లో జరిగిన బహుమతి ప్రదానోత్సవ వేడుకలో ఈ అవార్డులను కేంద్ర బొగ్గు శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, కేంద్ర బొగ్గు శాఖ సహాయ మంత్రి సతీష్ చంద్ర దూబే చేతుల మీదుగా సింగరేణి సీఎండీ ఎన్. బలరాం, డైరెక్టర్ (పీపీ) వెంకటేశ్వర రెడ్డి, జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్, ప్రాజెక్ట్ ఆఫీసర్ నలజాల రాధాకృష్ణ, రెసిడెంట్ మేనేజర్ నిరజ్ కుమార్ ఓజా అందుకున్నారు. దేశవ్యాప్తంగా కోల్ ఇండియా, సింగరేణి, ఇతర ప్రైవేటు సంస్థలకు సంబంధించిన 380 గనులు ఫైవ్ స్టార్ రేటింగ్ కోసం దరఖాస్తు చేసుకున్నాయి. ఈ గనుల్లో పూర్తి ప్రమాద రహితంగా ఉన్న అత్యుత్తమ గనులను ప్రతి ఏడాది కేంద్ర బొగ్గు శాఖ ఎంపిక చేస్తుంది, రక్షణను పెంపొందించడానికి, రక్షణలో పోటీతత్వాన్ని పెంపొందించుకోవడం




కోసం ఈ పోటీలను కేంద్ర బొగ్గు శాఖ నిర్వహిస్తోంది. ప్రమాద రహిత గనుల్లో తిరిగి మేలైన వాటికి ఫైవ్ స్టార్ రేటింగ్ ఇస్తారు. దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన కొన్ని ఫైవ్ స్టార్ రేటింగ్ గనుల్లో సింగరేణి సంస్థ కూడా నిలవడం సింగరేణికి రక్షణపై గల నిబద్ధతకు నిదర్శనం. గత ఏడాది నిర్వహించిన పోటీల్లో సింగరేణి సంస్థ రెండు భూగర్భ గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించగా ఈ ఏడాది రెండు ఓపెన్ కాస్ట్ గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించడం గమనార్హం. గని అధికారులు రక్షణపై తీసుకుం టున్న ప్రత్యేక చర్యలు మరియు రక్షణపై వచ్చిన సూచనల అమలుతో పాటు కార్మికులను చైతన్య పరుస్తున్న నేపథ్యంలో ఈ గనుల్లో ప్రమాదాల సంఖ్య దాదాపు శూన్యం స్థాయికి చేరుకుంది. ఈ నేపథ్యంలో ఈ గనులు ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించాయి. ఈ కార్యక్రమం లో కేంద్ర బొగ్గు శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్తా, అడిషనల్ సెక్రటరీలు విస్మిత తేజ్, రూపిందర్ బ్రార్, సంతోష్ పాల్గొన్నారు.

**సీఎండీ బలరాం అభినందనలు**

సింగరేణికి చెందిన రెండు ఓపెన్ కాస్ట్ గనులకు 5 స్టార్ రేటింగ్ అవార్డులు రావడం పట్ల సంస్థ చైర్మన్ మరియు ఎండి ఎన్. బలరాం తన హర్షం ప్రకటించారు. ఇదే తరహాలో అన్ని ఓపెన్ కాస్ట్ గనులు, భూగర్భ గనులు ప్రమాద రహితంగా పనిచేస్తూ దేశవ్యాప్తంగా అత్యుత్తమ గనులుగా నిలవాలని, వచ్చే ఏడాది మరిన్ని ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులు పొందాలని ఆయన ఆకాంక్షించారు.

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అభినందనలు**

సింగరేణి సంస్థకు చెందిన రెండు గనులు రక్షణలో ఫైవ్ స్టార్ రేటింగ్ పొందడం పట్ల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు తన అభినందనలు తెలియజేశారు. ఉత్పత్తితో పాటు రక్షణ పై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న గనులను ఇతర గనులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు ఉత్పాదకత పెంచుతూ సింగరేణికి మరింత మంచి పేరు తీసుకురావాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు.

## కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

### - రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను తరుగు లేకుండా కొంటాం
### - ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

**సూర్య, జూలపల్లి**



మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 60 మంది కళ్యాణ లక్ష్మీ,షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ. 60, 06,960/-విలువ గల చెక్కులను మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంటి స్థలం ఉన్న ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు.గత ప్రభుత్వ హయాంలో రైస్ మిల్లర్లతో కుమ్మక్కై క్వింటాలకు 10 నుండి 20 కిలోల వద్ద కటింగ్ చేసిన బిఆర్ఎస్ నాయకులు ఏ ముఖం పెట్టుకొని రైతుల గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చి, మోసం చేసి, పారిపోయే పార్టీ కాదని, ఇచ్చిన మాట ప్రకారం రైతులందరికీ రుణమాఫీ చేస్తామని, రైతు భరోసాను అందిస్తామని,సన్న వడ్లకు ఈ సీజన్ నుండే 500 రూపాయల బోనస్ చెల్లిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్ రావు,మాజీ జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్, తహసిల్దార్ జక్కని స్వర్ణ, ఎంపిఓ వెన్నపు రెడ్డి అనిల్ రెడ్డి,ఆర్ఐ సందీప్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు గండు సంజీవ్,బొజ్జ శ్రీనివాస్,ఈర్ల స్వామి,పొట్టాల శంకరయ్య, సిరికొండ కొమురయ్య,కొమ్ము పోచాలు,బండి స్వామి,జెట్టి సతీష్,కనకట్ల నర్సింగం, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బీసీ కులాలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ఏ బి సి డి ఈ లుగా ఉప వర్గీకరణ చేయాలి

**సూర్య, మంథని**



తెలంగాణ బీసీ ఫెడరేషన్ ఆదేశాల మేరకు 33 జిల్లాల కలెక్టర్లకు మరియు 119 నియోజకవర్గాల తహసిల్దార్లకు వినతి పత్రాలు కార్యక్రమంలో భాగంగా మంథని తహసిల్దార్కు బీసీ ఫెడరేషన్ కులాల సమితి మంథని నియోజకవర్గ కన్వీనర్ కావేటి సమ్మయ్య వినతిపత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో జీవో నెంబర్ 18 ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుల గణన చేపడుతున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మరియు ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబుకు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు తెలంగాణ బిసి ఫెడరేషన్ కులాల సమితి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇదే సందర్భంగా బీసీ కులాలకు స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు ఏ బి సి డి ఈ లు గా వర్గీకరణ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గోటికారి కిషన్ జి పాల్గొన్నారు.

## దేవునిపల్లి జాతరలో దుకాణాలకు 25న బహిరంగ వేలం

**సూర్య-పెద్దపల్లి రూరల్**

మండలంలోని దేవుని పల్లి గ్రామంలో జరిగే జాతర దుకాణాలకు ఈ నెల 25న బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో శంకరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు కొబ్బరికాయలు అమ్ముకునేందుకు రూ.50000, లడ్డూ పులిహోర ప్రసాదములు అమ్ముకునేందుకు రూ.50000, ప్యాలాలు పుట్నాలు అమ్ముకునేందుకు రూ.10000 ఆలయం వద్ద 25న మధ్యాహ్నం 1 గంటలకు సీల్డ్ కవర్లో బహిరంగ వేలం నిర్వహిస్తామని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తికలవారు డిపాజిట్ మరియు షెడ్యూల్ ఫారం 100 రూపాయలు చెల్లించి వేలంపాటలో పాల్గొనగలరని సూచించారు.

## గీత కార్మికుడిని పరామర్శించిన మాజీ ఎంపిపి

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్పూర్ మండలానికి చెందిన గీత కార్మికుడు గర్రెపల్లి వెంకటేష్ గౌడ్ ప్రమాదవశాత్తు ఈత చెట్టు పడి గాయపడ్డారు. పెద్దపల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వెంకటేష్ గౌడ్ ను మాజీ ఎంపీపీ, ఆల్ ఇండియా గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్యాల రామచంద్ర గౌడ్, జిల్లా అధ్యక్షులు భూషణ వేణి రమేష్ గౌడ్ లు పరామర్శించారు. డాక్టర్లను కలిసి మాట్లాడి వైద్యం అందించాలని కోరారు. ప్రభుత్వం నుంచి వచ్చే ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరారు.

## కె.వి.పి.ఎస్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తా

**సూర్య, మంథని**



మంథని మండల కేంద్రంలో కెవిపి ఎస్ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘంలో మంథని లింగయ్య చేరారు. గతంలో కెవిపిఎస్లో వివిధ హోదాల్లో పనిచేసి, వ్యక్తిగత కారణాలవల్ల సంఘంలో పని చేయలేక పోయిన లింగయ్య, అక్కడి వర్గాల కోసం నిరంతరం పనిచేస్తున్న కెవిపిఎస్ లో చేరి మళ్లీ తన వర్గ ప్రజల హక్కుల కోసం పోరాడాలని జిల్లా అధ్యక్షులు మోదంపల్లి శ్రావణ్ కెవిపిఎస్ లోకి కండువా కప్పి ఆహ్వానించాడు. ఈ సందర్భంగా మంథని లింగయ్య మాట్లాడుతూ కేవీపీఎస్ అనే సంఘం అట్టడుగు వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడుతుందనీ, రాష్ట్ర వ్యాప్తంగా అనేక సామాజిక సమస్యలపై పోరాటాలు చేసి ప్రజల మన్ననలు పొందిందనీ, ప్రతి గ్రామంలో దళితులకు రెండు ఎకరాల స్మశాన వాటిక సాధించడంలో అనేక పోరాటాలు చేసి విజయాలు సాధించిందన్నారు. అలాగే తెలంగాణ వ్యాప్తంగా ఏ మూలన దళితులపై దాడులు జరిగిన వెంటనే స్పందించే సంఘం కెవిపిఎస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, బావు రవి, కేవీపీఎస్ నాయకులు ఇరుగురాల ప్రసాద్, నల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థలో ఈ అండ్ ఏం అధికారుల బదిలీలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో పనిచేసే ఈఅండ్ఏం అధికారుల బదిలీ చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. డిజిఎంలు శ్రీరాంపూర్ డివిజన్ ఎస్ఆర్ పి ఓసీపీ-2 లో పనిచేస్తున్న ఎం.వి. ఎన్.ఏ. చంద్ర శేఖర్ను ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 ప్రాజెక్టకి, ఎస్ఈలు ఆర్జీ-2 డివిజన్ ఓసీపీ-3 ప్రాజెక్టలో పనిచేస్తున్న మంచాల నాగరాజును శ్రీరాంపూర్ డివిజన్ ఎస్ఆర్ పి ఓసీపీ-2కు, శ్రీరాంపూర్ డివిజన్ ఎస్ఆర్ పి ఓసీపీ-2లో పనిచేస్తున్న ఎస్.శ్యామ్ సుందర్ రావును ఆర్జీ-2 డివిజన్ ఓసీపీ-3 ప్రాజెక్టకు, డివైఎస్ఈలు ఎస్టీపీపీలో పనిచేస్తున్న అజ్మీరా బీమాను ఆర్జీ-1 డివిజన్కు, శ్రీరాంపూర్ లో పని చేస్తున్న గట్టపల్లి దామోదర్ కుమార్ ను బెల్లంపల్లి కైరిగూడ ఓసీపీకి, ఆర్జీ-2 డివిజన్ ఓసీపీ-3 ప్రాజెక్టలో పనిచేస్తున్న గుండ్ల శ్రీధర్ ను శ్రీరాంపూర్ డివిజన్ ఎస్ఆర్ పి ఓసీపీ-2కు, ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 ప్రాజెక్టలో పనిచేస్తున్న వేములపల్లి సురేష్ కుమార్ను ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 సిహెచ్ పికి బదిలీ చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది.

## ఉపాధ్యాయుల నిరసన

**సూర్య-పెద్దపల్లి రూరల్**




పెండింగ్ డిఏల విడుదల, పిఆర్సీ అమలు చేయాలని మండలం లోని అప్పన్నపేట జడ్.పి.హెచ్.ఎస్లో జిల్లా ఉపాధ్యాయులు మంగళవారం మధ్యాహ్న భోజన సమయంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో తపస్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర బాధ్యులు ఎలుగం కనకయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సట్టు పురుషోత్తం, కుక్కు వెంకటస్వామి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సార్... నీటి ఎద్దడి నివారించండి

### - జోన్-1 మహిళల విన్నపం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ జోన్-1లో నీటి ఎద్దడి తీవ్రంగా ఉందని మంగళవారం మహిళలు ఏ యూనియన్ నాయకుల, రాజకీయ నాయకుల సహకారం లేకుండా నేరుగా ఆర్జీ-3 జిఎం కార్యాలయంకి వెళ్లి వినతి పత్రం అందచేశారు. జోన్-1లో రెండు రోజులకు ఒకసారి నీళ్లు వస్తున్నాయని, బోరింగుల వద్ద నుండి నీరు తెచ్చుకో వడం చాలా కష్టం వస్తుందని తెలిపారు. నీటి ఎద్దడి నివారించాలని కోరారు. బోరింగుల వద్ద నుండి నీరు తెచ్చుకోవడానికి ఇబ్బందులు ఉన్నప్పటికీ, నల్లాలు సరియైన సమయంలో రాకపోవడంతో బోరింగ్ వద్ద నుండి నీరు తెచ్చుకోవాలని కష్టం అని తెలిసిన ఒక బోరింగ్ వేయడం కోరడం జరిగింది. డ్రైనేజీలను శుభ్రం చేయాలని, క్వార్టర్లకు సున్నం వేయాలని, చెత్త, చెదారం తొలగించాలని డివైపిఎం గుర్రం శ్రీహరికి మహిళలు వినతిపత్రం అందజేశారు.

# సింగరేణి ఓసీపీ-1 ప్రాజెక్టు @ 50 ఏళ్లు



**సూర్య, సెంటినరీ కాలనీ**

**తెలంగాణలో అతి పెద్ద సంస్థ సింగరేణి. 115 సంవత్సరాల చరిత్ర కలిగిన సంస్థ లో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని, ఎందరో ప్రాణ త్యాగాల ఫలితంగా, నేడు 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసే స్థాయికి సింగరేణి సంస్థ ఎదిగింది. సంస్థ లో మరో ఆణిముత్యంగా, బొగ్గు ఉత్పత్తిలో టాప్ గేర్ లో ఉండే రామగుండం రీజియన్ లోని ఆర్జీ -3 డివిజన్ ఓసీపీ -1 ప్రాజెక్టు కు 50 సంవత్సరాలు(ఏళ్లు) నిండాయి. దేశానికే విద్యుత్ వెలుగులు అందించే ఎన్.టీ.పీ.సీ సంస్థకు ఓసీపీ-1 ద్వారా నిరంతరం బొగ్గు సరఫరా జరుగుతుంది. 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఓసీపీ-1 ప్రాజెక్టు పై 'సూర్య' ప్రత్యేక కథనం...**

ఈ గని 24-10-1974 లో అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు ప్రారంభించారు. 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఈ గనిలో మరో 20 సంవత్సరాల వరకు బొగ్గు ఉత్పత్తి చేసే ప్రణాళికలను సీ%డ%ఎండీ నునావత్ బలరాం నాయక్, డైరెక్టర్ లు జీ.వేంకటేశ్వర రెడ్డి, డి.సత్యనారాయణ రావు



ఆధ్వర్యంలో అర్జీ -3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు సూచనలతో ప్రాజెక్ట్ ఆఫీసర్ నలజాల రాధాకృష్ణ సిద్ధం చేశారు. 930 హెక్టార్ల భూమి, ఐదు కిలోమీటర్ల తో విస్తరించి ఉన్న ఈ గని లో 220 మీటర్ల లోతులో నుంచి బొగ్గు తీస్తున్నారు. 50 సంవత్సరాల క్రితం ప్రారంభించిన ఈ ఓసీపీ లో ఇప్పటివరకు 67.60 మిలియన్ టన్నుల (676 లక్షల టన్నుల) బొగ్గు, 3534 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ (మట్టి ) తొలగించారు. ప్రస్తుతం 45 లక్షల టన్నుల బొగ్గు నిల్వలు, 120 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబి నిల్వ ఉండగా, మరో సంవత్సర కాలంలో ఉత్పత్తి చేస్తారు.

**ఓసీపీ-1 ఫేజ్ 3 లో 831 లక్షల టన్నుల బొగ్గు నిల్వలు:-**

ఓసీపీ -1 విస్తరణ ప్రాజెక్టు ఫేజ్ -3 పై యాజమాన్యం దృష్టి సారించింది. మూతపడ్డ జీడీకే -10 వ గని, వకీల్ పల్లి ప్రాంతంలో నిల్వ ఉన్న బొగ్గు తీయాలని నిర్ణయించామని జీఎం నరేంద్ర సుధాకర్ రావు, ప్రాజెక్ట్ ఆఫీసర్ నలజాల రాధాకృష్ణ తెలిపారు. 220 మీటర్ల లోతులో నుంచి తీస్తున్న బొగ్గు, ఫేజ్ -3 లో 300 మీటర్ల లోతు నుంచి తీయాల్సి ఉంటుంది. ఈ ప్రాజెక్టులో 861 లక్షలు టన్నుల ( 86.10 మిలియన్ టన్నుల) బొగ్గు నిల్వలు ఉండగా, 9117 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబి (మట్టి) తీయవలసి ఉంటుంది. 19 సంవత్సరాల జీవితకాలం పెరుగుతుంది. గతంలో ఒక టన్నుకు 5.8 స్టిఫ్ రేషియో ఉండగా, ఈ ప్రాజెక్టు లో 10.58 స్టిఫ్ రేషియో ఉంటుంది.

**1040 మంది ఉద్యోగులు ..... భారీ వాహనాలు:-**

ఓసీపీ-1 ప్రాజెక్టు లో 1040 మంది అధికారులు, సూపర్వైజర్లు, కార్మికులు ఉన్నారు. 12 క్యూబిక్ మీటర్లవి ఒక్కటి , 11 క్యూబిక్ మీటర్లవి రెండు, 5 క్యూబిక్ మీటర్లవి 4 షావల్స్ ఉన్నాయి. 100 టన్నుల కేపాసిటివి 27, 60 టన్నుల కేపాసీటివి 15 డంపర్లు, 14 డోజర్లు, 8 వాటర్ ట్యాంకర్లు ఉన్నాయి.

**డంప్ యార్డ్ ల పై సోలార్ పవర్ ప్లాంట్ :-**

దేశంలోనే మొట్టమొదటిసారిగా డంప్ యార్డ్ (మట్టి కుప్పలపై) సోలార్ (సౌర విద్యుత్) పవర్ ప్లాంట్ ను ఓసీపీ -1 లో ఏర్పాటు చేశారు. 120 మీటర్ల ఎత్తులో ఉన్న డంప్ యార్డ్ పై ఈ ప్లాంట్ ఏర్పాటు జరిగింది. 22 మెగావాట్ల (ఏం.డబ్ల్యూ ) సోలార్ విద్యుత్ ఉత్పత్తి జరుగుతుంది.

**ఆకర్షణగా డ్రాగ్ లైన్ :-**

ఓసీపీ -1 లో అతి పెద్ద భారీ యంత్రం డ్రాగ్ లైన్ ( పృథ్వి భంజన్) ఆకర్షణగా నిలుస్తుంది. 27/11/1986 లో ఈ డ్రాగ్ లైన్ (డబ్ల్యూ -2000) ను అప్పటి ముఖ్యమంత్రి ఎన్.టీ.రామారావు ప్రారంభించారు. ఎన్నో లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ ని తొలగించిన ఈ యంత్రం కాల పరిమితి ముగియడంతో ప్రస్తుతం పక్కన పెట్టారు.

**రక్షణలో ఎన్నో అవార్డులు :-**

సింగరేణి సంస్థ రక్షణకు భారీగా ప్రాధాన్యతనిస్తుంది. 2016,2017,2018,2019, 2021,2022 లో యానివల్ సేఫ్టీ అవార్డులు దక్కడం విశేషం. 2014 లో పర్యావరణ పరిరక్షణ ( ఎన్విరాన్మెంట్) అవార్డు దక్కింది. ఈ ప్రాజెక్టు కు దేశంలో అన్ని రంగాల్లో ప్రతిభ కనబర్చిన గనిగా ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డు రాగ,ఈ నెల 21 వ తేదీన కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అవార్డు ప్రదానం చేశారు. ప్రస్తుతం ఓసీపీ -1 లో క్వారీలో 25 బెంచీలు ఉన్నాయి. గతంలో భారీ వాహనాలు నడిచేటప్పుడు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు 24 కిలోమీటర్ల దూరం వరకు క్వారీలో ప్రత్యేక రోడ్డు నిర్మించడం విశేషం. దొంగతనాలు అరికట్టడానికి, రక్షణ పై దృష్టి సాధించడానికి ప్రాజెక్టు లో 40 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతరం నిఘా పెంచారు.

**24న జూబ్లీ ఉత్సవాలపై దృష్టి :-**

ఓసీపీ -1 లో ప్రాజెక్టుకు ఈనెలలో తో 50 ఏళ్లు నిండుతాయి. జూబ్లీ ఉత్సవాలపై జీఎం నరేంద్ర సుధాకర్ రావు, ప్రాజెక్ట్ ఆఫీసర్ నలజాల రాధాకృష్ణ దృష్టి సారించారు. సీ%డ% ఏం డీ నునావత్ బలరాం నాయక్ , డైరెక్టర్లు జీ.వెంకటేశ్వర్ రెడ్డి, డి.సత్యనారాయణ రావు, యూనియన్ నాయకులను ఆహ్వానించి ఉత్సవాలు జరిపే ఆలోచనలో ఉన్నారు. పాతతరం అధికారులను, కార్మికులను పిలిచి సన్మానించడం, మొక్కలు నాటడం పై దృష్టి సారించారు.

### సింగరేణిని కాపాడుకుందాం

**- సీ&ఎండీ నునావత్ బలరాం**



సింగరేణి సంస్థ ను కాపాడు కుందాం. మన చేతిలోనే సింగరేణి భవిష్యత్తు ఉంది. ఓసీపీ-1 ప్రాజెక్టు 50 ఏళ్లు నిరాటంకంగా బొగ్గు ఉత్పత్తి ని అందించింది. ప్రాజెక్టు ఉద్యోగులకు శుభాకాంక్షలు.

### ఉద్యోగుల కృషి ఎనలేనిది:-

**-డైరెక్టర్(పా) జి.వి.రెడ్డి**



ఓసీపీ-1 ఉద్యోగుల కృషి ఎనలేనిది. ఉద్యోగుల ందరు సహకారంతో ప్రాజెక్టులు ముందుకు సాగుతున్నాయి. 50 ఏళు ్ల నిండిన సందర్భంగా ఉద్యోగు లందరికీ శు భాకాంక్షలు. ఉద్యోగుల సహకారంతో ఈ ప్రాజెక్టు మరింత ముందుకు సాగాలి.

### అందరి కృషితోనే బొగ్గు ఉత్పత్తి:-

**-ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు**



అందరి కృషితోనే బొగ్గు ఉత్పత్తి జరుగుతుంది. ముఖ్యంగా ఓసీపీ-1 ప్రాజెక్టు బొగ్గు ఉత్పత్తి లో ఎన్నో రికార్డు లు సృష్టించింది. 50 ఏళ్లు ఈ ప్రాజెక్ట్ బొగ్గు ఉత్పత్తిలో ఏందరో ఉద్యోగుల త్యాగాల ఉన్నాయి. ఉద్యోగులందరికీ శు భాకాంక్షలు.

### ప్రాజెక్ట్ లో పని చేయడం చాలా సంతోషంగా ఉంది:-

**- ప్రాజెక్ట్ ఆఫీసర్ నలజాల రాధాకృష్ణ**



ఓసీపీ-1 ప్రాజెక్ట్ లో పనిచేయడం చాలా సంతోషంగా ఉంది. ఇంత పెద్ద ప్రాజెక్టు లో ప్రతిరోజు బొగ్గు ఉత్పత్తి సాధించా లంటే ఉద్యోగులందరూ ఒకే తాటిపైకి వచ్చి పని చేస్తున్నారు. రక్షణతో కూడా బొగ్గు ఉత్పత్తి చేస్తున్నారు. 50 ఏళ్లు నిండిన ఈ ప్రాజెక్టు లో మరింత బొగ్గు నిల్వ లు ఉన్నాయి. ఈ ప్రాంతంలో ఈ ప్రాజెక్టును ఇవ్వడం దేవుడిచ్చిన వరం గా భావించవచ్చు. 50 ఏళ్ళు నిండిన ఈ ప్రాజెక్ట్ ఉద్యోగులకు శుభాకాంక్షలు.

### సింగరేణికి రుణపడి ఉంటాం

**- జక్కుల దామోదర్ రావు, సూపరవైజర్**



సింగరేణి సంస్థకు రుణపడి ఉంటాము ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ఓసీపీ-1 ప్రాజెక్టు రికార్డులు సృష్టించింది. ఈ గనిలో పని చేయడం మా అదృష్టం. ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు.

# స్మార్ట్ బజార్ లో నయా నాటకం..

**- తూకంలో అవకతవకలు - బియ్యం సంచులపై అర్ధకిలో నుండి కిలో మాయం**

**- లేబుల్లో ఒక రేటు. కంప్యూటర్ బిల్లులో ఇంకో రేటు - ఏంటని ప్రశ్నిస్తే పొంతన లేని సమాధానం ఇచ్చిన స్టోర్ మేనేజర్**

**- సామాన్యులకు మోసం చేస్తున్న బాన్సువాడలోని స్మార్ట్ బజార్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

సంవత్సరం క్రితం బాన్సువాడ లో రిలయన్స్ స్మార్ట్ బజార్ ఏర్పడుతుందంటే పట్టణ ప్రజలతో పాటు గ్రామీణ ప్రజలు కూడా సంతోషం వ్యక్తం చేశారు. ఏ వస్తువైన తక్కువకే వస్తుందని సంబరపడ్డారు. అదే అదునుగా భావించి కొత్త కొత్త ఆఫర్లను చూపుతూ, తూకంలో అవకతవ కలు చేస్తూ, వినియోగదారులను మోసం చేస్తున్న విషయం వెలుగులోకి వచ్చింది. అలాగే ప్రతి వస్తువుపై డిస్ప్లేలో ఒకరేటు చూపుతూ కంప్యూటర్ బిల్లింగ్ లో ఇంకో రేట్ ఉంటుంది. అదంతా కూడా వినియోగదారుడు గమనించక నిండా మోసపోతున్నాడు. వివరాల్లోకి వెళ్తే బాన్సువాడ పట్టణానికి చెందిన ఒక వ్యక్తి సోమవారం బియ్యం సంచి ( 26 కిలోలు )






కొనుగోలు చేశారు. ఎందుకో అనుమానం వచ్చి ఇది 26 కిలోలు ఉండదని, ఈ బియ్యం బస్తాను ఒకసారి తూకం వేయాలి అని కోరగా అదే స్మార్ట్ బజార్ లో తూకం వేశారు. అప్పుడు అందులో 26 కిలోలకి బదులు 25.5 కిలోలు వచ్చింది. 500 గ్రాములు ఎందుకు తగ్గింది అని నిలదీయగా పొంతన లేకుండా సమాధానం ఇస్తూ ఆ వెయిట్ మెషిన్ పని చేయడం లేదు అని దాదాపు గంట పాటు కొనుగోలుదారుడిని విస్మయానికి గురిచేశారు. ఇదంతా చూసి తను మోసపో యానాని గ్రహించిన వినియోగదారుడు సూర్య ప్రతినిధి కి విషయమంతా చరవాణి లో తెలు పగా, వెంటనే స్మార్ట్ బజార్ కి వెళ్లి స్టోర్ మేనే జర్ కి సూర్య ప్రతినిధి ప్రశ్నించగా పొంతనలేని సమాధానాలతో తప్పించుకునే ప్రయత్నం చేశా రు. కొనుగోలు చేసిన బియ్యం సంచిని మరోసారి తూకం వేయాలని కోరితే పెద్ద వెయింగ్ మెషిన్ ఒక్కటే ఉందని, కానీ అది పని




చేయడం లేదని సమాధానం ఇచ్చారు. మరి బయట తూకం వేసి చూపిస్తాం అంటే ఎక్కడ ఈ బండారం బయటపడుతుందో అని భావించి ఆ బియ్యం సంచి ఇప్పుడు లేదు. కావాలంటే ఎవరికీ ఫిర్యాదు చేసుకుంటారో చేసుకోండి అని సమాధానం ఇచ్చారు. మరి పని చేయని తూకం మెషిన్ పైనే రైతుల నుండి తెచ్చిన కూరగాయ లను తూకం వేస్తున్నారు. అంటే ఇటూ రైతులకు, అటు కస్టమర్లను నిండా ముంచుతున్నారు అని అర్థం అవుతుంది. ఇక్కడ ఒక్కొక్క వెయింగ్ మెషిన్ లో ఒక్కొక్క రకంగా కొలతలు చూపిస్తు న్నాయి. ఇప్పటికైనా మెట్రాలజీ అధికారులు స్పందించి బాన్సువాడ లోని స్మార్ట్ బజార్ లో తూకం కొలతల్లో జరుగుతున్న అవకతవకలపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# డిటిఓను కలిసిన ఎస్టియు నాయకులు

**- నూతన ఉపాధ్యాయుల ట్రెజరీ ఐడి అలాట్మెంట్ త్వరితగతిన పూర్తి చేయాలని వినతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



డీఎస్సి 2024 లో నూతనంగా నియామకమైన ఉపాధ్యాయులకు సంబంధించి ట్రెజరీ ఐడి త్వరితగతిన కేటాయించాలని కరీంనగర్ జిల్లా ట్రెజరీ అధికారి నాగరాజుని ఎస్టియు జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పిఆర్ శ్రీనివాస్, కట్టా రవీంద్ర చారి వారి కార్యాలయంలో కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన ఉపాధ్యాయులు వారి డ్రాయింగ్ ఆఫీసర్ల ద్వారా వీలైనంత తొందరగా ఎస్ టి ఓ ల నుండి డి టి ఓ కార్యాలయానికి ట్రెజరీ ఐడి అప్లికేషన్ ఫారాలు అందజేయాలని సప్లమెంటరీ బిల్స్ సంబంధిత ఎస్టీలలో జమ చేయుటకు వీలుగా నూతన ఉపాధ్యాయులకు ట్రెజరీ ఐడి, ప్రాన్ నెంబర్ కేటాయింపు త్వరగా పూర్తి చేయుటకు హామీ ఇచ్చారని వారు తెలిపారు అలాగే బదిలీ కాబడి ఈ మధ్య రిలీవైన టీచర్లకు సంబంధించి హెచ్ఆర్ఏ లో మార్పులు లేనప్పుడు నాన్ డ్రాయల్ సర్టిఫికెట్తో నూతన స్టేషన్లో బిల్లులకు అనుమతిస్తామన్నారని.నూతనంగా నియామకమైన ఉపాధ్యాయుల వేతన బిల్లులు విడిగా ఇన్ డూప్లికేట్ తో సంబంధిత ఎస్టీవోలలో సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్టియు నాయకులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

బుధవారం 23 అక్టోబర్ 2024



# కొనుగోలు కేంద్ర ప్రారంభానికి జాప్యం ఎందుకు?

## - సింగిల్ విండో చైర్మన్లు బిఆర్ఎస్ పార్టీ అవ్వడమే రైతులకు శాపమా

## - చందుర్తి కొనుగోలు కేంద్రాలపై ఎమ్మెల్యే నోరు విప్పకపోవడం ఆంతర్యమేమిటి

**సూర్య, చందుర్తి**



రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రంతోపాటు మండలంలో వివిధ గ్రామాలలో వరి కోతలు మొదలై 20 రోజులు కావస్తున్న మండల కేంద్రంలో ఒక సింగిల్ విండో కార్యాలయం మండలంలోని సనుగుల గ్రామం లో మరొక సింగిల్ విండో కార్యాలయం రెండు ఉన్నప్పటికీ ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించక జాప్యం ఎందుకు జరుగుతుంది ఆయా సొసైటీల పాలకవర్గాలు సోద్యం చూస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాను సారం కలెక్టర్ కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ చందుర్తి మండలంలో ఇప్పటివరకు కొనుగోలు కేంద్రం ప్రారంభం కాలేదని నియోజకవర్గంలో అన్ని మండలాలలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారని ఐకెపి ద్వారా ప్యాక్స్ ల ద్వారా కొనుగోలు చేస్తున్నారని కానీ చందుర్తి మండలం లో మాత్రం ఇప్పటివరకు ఒక్క గింజ కూడా కొనుగోలు జరగలేదని రైతు నాయకులురైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇదంతా చూస్తే రెండు పాలకవర్గాలు కూడా బిఆర్ఎస్ పార్టీకి చెందినయని అదే రైతుల పక్షాన శాపంగా మారిందని పాలకవర్గాలు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న చందుర్తి మండలం నా రాజకీయ గడ్డ అని చెప్పుకుంటున్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నోరు విప్పకపోవడం ఆంతర్యం ఏమిటని చందుర్తి రైతు సంఘాల నాయకులు రైతులు ప్రశ్నించుకుంటున్నారు కాగా అకాల వర్షాలు రైతులు ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దయితూ రైతులు అనేక కష్టాలు పడుతున్న ఎవరు పట్టించుకోవడం లేక రైతులు ఆందోళన చెందుతున్నారు ఇదే ఆసరాగా తీసుకొని డైరెక్టర్ ముసుగులో ఉన్న దళారులు రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి చైర్మన్ మిల్లర్లతో కుమ్మక్కై కమిషన్లతో దందా సాగిస్తున్నారని మండలంలో ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి సింగిల్ విండో ఓ చైర్మన్‌కు మిల్లు ఉండడం వలన దాళరులతో కుమ్మక్కై కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాక దళారుల ద్వారా మిల్లులకు ధాన్యాన్ని తెప్పించుకుంటున్నారని ప్రభుత్వానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని రైతుల పక్షాన నాయకులమని చెప్పుకుంటూ రైతుల నడ్డి విరుస్తున్నారని రైతు సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో దళారి వ్యవస్థ రోజు రోజుకి ఎక్కువ అవుతుందని రైతులను నిండా ముంచుతున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా ప్రభుత్వము వెంటనే కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి చర్యలు తీసుకొని రైతులను ఆదుకోవాలని పలువురు నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# నవంబర్ 4న మాజీ సర్పంచుల పోరుబాట

**సూర్య సిరిసిల్ల టౌన్**



సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదచేయాలని తాజా మాజీ సర్పంచుల జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షలు 5వ రోజుకు చేరాయి. వీరిదీక్షలకు రాష్ట్ర సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సురివి యాదయ్య గౌడ్ సంఘీభావం తెలిపారు. సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తా వద్ద తాజా మాజీ సర్పంచ్‌లకు రావాల్సిన పెండింగ్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వ మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన దీక్షలు ఐదవ రోజుకు చెరగ ఈరోజు దీక్షలో బోయిన్ పల్లి,వేములవాడ రూరల్ సర్పంచులు కూర్చున్నారు. దీక్షకు మద్దతుగా సర్పంచుల రాష్ట్ర జేఏసీ కమిటీ,రాష్ట్ర అధ్యక్షులు సురివి యాదయ్య గౌడ్,ఉపాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి,మాట్ల మధు మద్దతు ప్రకటించారు. మరోవైపు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మద్దతు తెలిపారు. సర్పంచులు చేసే ఉద్యమానికి ఎల్లవేళలా మా మద్దతు ఉంటాదని హామీ ఇచ్చారు. పార్టీలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి పరిచిన తమను ప్రస్తుత పాలకవర్గం వేరు చేసి మాట్లాడటం సరికాదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మాజీ సర్పంచులు చేసిన అభివృద్ధి పనులపై ఎంబి రికార్డు తెప్పించుకొని నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని లేదంటే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. నవంబర్ 4న చలో హైదరాబాద్ పోరుబాట చేపడుతున్నట్లు ప్రకటించారు. ఈ రిలే నిరాహార దీక్షలో జిల్లా అధ్యక్షులు అక్కెనపల్లి కరుణాకర్, ప్రధాన కార్యదర్శి దుమ్మ అంజయ్య, ఉపాధ్యక్షులు గణప శివజ్యోతి, కార్యదర్శిలు, వలగొండ వేణుగోపాలరావు,కీర్తిరెడ్డి వెంకట నరసింహారెడ్డి పడిగల రవీందర్,గడ్ల సుమతి,చల్ల నారాయణ, గున్నాల లక్ష్మణ్,తాడేపు ఎల్లం,కోల నరసయ్య, జిల్లా సర్పంచులు పాల్గొన్నారు.

## కొలనూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలంలోని కొల నూర్, నాగారం, పల్లి మక్త, గ్రామాల్లో ప్యాక్స్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కొలనూర్ ప్యాక్స్ చైర్మన్ సంకినేని రామ్మోహన్ రావు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు కాకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కాశావేణి మహేష్ యాదవ్,ప్యాక్స్ డైరెక్టర్లు గోపాడి జ్యోతి, ఉత్తేమ్ అంజయ్య,నాయకులు వీరవేణి తిరుపతి యాదవ్,రవీందర్ రావు,ఎల్లయ్య, తిరుపతి, పెద్ది వెంకటేశం,సిఈ వో గాజుల రాజేశం, పాల్గొన్నారు.

## ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

**సూర్య, ఇల్లంతకుంట**

మండలంలోని గాలిపల్లి నుండీ తాళ్లపల్లి గ్రామానికి వెళ్లే మార్గంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై. కే. శ్రీకాంత్ తెలిపారు. మంగళవారం నమ్మదగిన సమాచారం మేరకు గాలిపల్లి నుండీ తాళ్లపల్లి గ్రామానికి తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ నుపట్టుకొని స్టేషన్‌కు తరలించి, డ్రైవర్ ఒరుగంటి అనీల్‌పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

## నేడే మాదిగ మాదిగ ఉపకులాల ఆత్మగౌరవ సభను విజయవంతం చేద్దాం

**సూర్య సిరిసిల్ల టౌన్**



మాదిగ మాదిగ ఉపకులాల 30 ఏళ్ల ఆకాంక్ష నెరవేరబోతున్న ఎస్సీ వర్గీకరణను హర్షిస్తూ నేడు సిరిసిల్లలో తలపెట్టిన భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మాదిగ మాదిగ ఉపకులాల జేఏసీ చైర్మన్ కత్తెర దేవదాస్ పిలుపునిచ్చారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 30 ఏళ్లుగా మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేశారని ఆయన ఫలితంగానే సుప్రీంకోర్టు తాజాగా వర్గీకరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో మాదిగలను ఏకం చేసే దిశగా సిరిసిల్లాలో తలపెట్టిన బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇట్టి సభకు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, మంత్రి రాజన ర్సింహ, ప్రభుత్వ విప్ వడ్లూరి లక్ష్మణ్ హాజరవుతున్నట్లు వారు తెలిపారు. సిరిసిల్ల జిల్లాలోని మాదిగలు పెద్ద ఎత్తున డబ్బు చప్పులతో అంబేద్కర్ వద్ద జరిగే సభకు తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాదిగ మాదిగ ఉపకులాల ఐక్యవేదిక కన్వీనర్ కత్తెర దేవదాస్ దళిత సంఘాల నాయకులు లింగంపల్లి సత్య నారాయణ, బొడ్డు నారాయణ, ఆవునూరు వెంకట్ రాములు,మంద నరేష్, ఎడ్ల నరేష్, నేదునూరి లక్ష్మణ్, గడ్డం కిరణ్, బట్టు సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువత ఉపాధి,ఉద్యోగ అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



నిరుద్యోగ యువత స్వయం ఉపాధి రంగంలో ఉద్యోగ అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పిలుపునిచ్చారు.

జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సీసీటీవీ ఇన్స్టాలైజేషన్,సాఫ్ట్ స్కిల్స్, బేసిక్ కంప్యూటర్‌పై రెండు నెలల పాటు ఇవ్వనున్న ఉచిత శిక్షణ శిబిరాన్ని సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి పనిచేయాలనుకునే యువత కోసం ఉద్యోగ అవకాశాలు క్యూ కడుతాయని, యువత ఖాళీగా ఉండకుండా తన విద్యార్హతకు తగిన ఉద్యోగం కోసం ఎదురుచూడకుండా, వచ్చిన ఉద్యోగంలో ప్రతిభ కనబర్చడం ద్వారా లక్ష్యాలను సాధించాలని అన్నారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛంద సంస్థల సహకారంతో రెండు నెలల పాటు ఉచిత వసతి భోజనం సదుపాయంతో సీసీటీవీ ఇన్స్టాలైజేషన్, సాఫ్ట్ స్కిల్స్, బేసిక్ కంప్యూటర్‌పై ఉచిత శిక్షణ అందించనున్నామని ఆయన తెలిపారు. శిక్షణ అనంతరం హైదరాబాద్, కరీంనగర్, వరంగల్ వంటి నగరాలలో ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటుగా స్వతహాగా పెట్టుకునేవారికి రుణాల కోసం సంబంధిత బ్యాంకుల సహాయంతో అనుసంధానం చేయడం జరుగుతుందని ఎస్పీ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చందుర్తి సి.ఐ వెంకటేశ్వర్లు, సిరిసిల్ల రూరల్ సి.ఐ మొగిలయ్య, ఎన్జీవోస్ సంస్థ అధికారులు ఉన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న ఐదు డిఏలను పిఆర్సి లను వెంటనే ప్రకటించాలి

**సూర్య బోయినపల్లి**



ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను పిఆర్సీలను వెంటనే ప్రకటించాలని తాపస్ జిల్లా అధ్యక్షులు గసికంటి శ్రీనివాస్ తెలిపారు. పిఆర్సీలను వెంటనే ప్రకటించాలని ఉపాధ్యాయ సత్యాగ్రహ దీక్ష కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలలలో బోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జి ధరించి నిరసన తెలుపుతూ ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు నెలల లోపు పెండింగ్లో ఉన్న డిఏలను పిఆర్సి లను అమలు చేస్తామని చెప్పి చేయకపోవడం ఉపాధ్యాయులను మోసం చేయడమే అని అన్నారు తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వి జగన్మోహన్ జిల్లా నాయకులు గిరిధర్ వెంకటరెడ్డి మండల బాధ్యులు ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొమురం భీమ్ జయంతి ఉత్సవాలు

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం "కొమురం భీమ్" జయంతి ఉత్సవా లను కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సి పల్ ఆర్ శేఖర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వి అంజయ్య, అధ్యాపకులు మహేందర్, జయ భరత్ రెడ్డి, గోపి, మహేందర్ రెడ్డి, సంతోష్, దేవయ్య, రవీందర్, అశోక్, శ్రీనివాసరావు, మంగమ్మ,లత, అరుణ, స్వప్న, జ్యోతి, దీపిక మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## గుడిలో చోరీ

**సూర్య, ఎల్లారెడ్డిపేట**

బండలింగంపల్లిలోని సాయిబాబా గుడిలో సోమవారం చోరీ జరిగింది. గుడి తాళాలు పగలగొట్టి గుడిలో చొరబడిన దుండగులు గుడిలోని హుండిని పగలగొట్టి సుమారు రూ.4 వేల నగదును దొంగలించారు. మంగళవారం ఈ విషయాన్ని గమనించిన ఆలయ ధర్మకర్త నర్రా అంజిరెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమాకాంత్ తెలిపారు.

# ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రూటినిని సకాలంలో పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ - ఎల్.ఆర్.ఎస్. స్క్రూటిని పురోగతి పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**





**సూర్య రాజన్న సిరిసిల్ల**

జిల్లాలో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రూటిని సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పురోగతి పై సమీక్ష నిర్వహించారు.జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ పట్టణ ప్రాంతాలు, ఇతర గ్రామీణ ప్రాంతాలలో వచ్చిన మొత్తం 42,942 ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులు, వివరాలను మండలాల వారీగా కలెక్టర్ తెలుసుకుంటూ పెండింగ్ ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యల పై పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రూటిని ప్రక్రియ 4 దశలలో పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్దేశించిందని కలెక్టర్ తెలిపారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను సర్వే నెంబర్ వారీగా సంబంధిత రెవెన్యూ గ్రామం/మున్సిపా లిటీ లలో బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన చేసి జిపిఎస్ ద్వారా సదరు భూమి కో ఆర్డినేట్స్ పక్కాగా నమోదు చేస్తూ అదే సమయంలో ఈ భూములు నీటి వనరుల బఫర్ జోన్ ,నాలా,చెరువులు ,హెరిటేజ్ బిల్డింగ్ ,డిఫెన్స్ ల్యాండ్ పరిధిలో వస్తుందో లేదో చెక్ చేసి ధ్రువీకరించాలని అన్నారు.జిల్లాలో పెండింగ్ ఉన్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫీల్డ్ లెవల్ సర్వే దృవీకరణ ప్రక్రియ దరఖాస్తులు యాక్సెప్ట్ లేదా రిజెక్ట్ పక్కాగా జరగాలని అన్నారు.మొదటి దశలో ధ్రువీకరణ పూర్తి చేసుకున్న దరఖాస్తులను నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా, రోడ్డు వెడల్పు ఓపెన్ స్పేస్ మొదలగు నిబంధనలు లేఔట్ లో పాటించారా అనే అంశాన్ని పరిశీలించి టౌన్ ప్లానింగ్ అధికారి ఆమోదించాలని, ఎల్.ఆర్.ఎస్ క్రింద భూముల క్రమబద్ధీకరణకు జనరేట్ ఐన ఫీజు వివరాలు దరఖాస్తుదారులకు తెలియజేసి త్వరగా చెల్లించేలా ఫాలో అప్ చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ప్రతి మండలం పరిధిలో పెండింగ్ ఉన్న దరఖాస్తులను అధికారులు నిర్దేశిత సమయంలోగా ధ్రువీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, ఇన్చార్జి డీపీఓ శేషాద్రి,ఇరిగేషన్ ఈ.ఈ అమరేందర్ రెడ్డి , సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు మీర్జా ఫసహత్ అలి బేగ్, సంపత్ రెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు ,ఎం.పి.ఓ.లు, రెవెన్యూ సిబ్బంది, పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తా

**- హెల్త్ కార్డులు, మంజూరి కోసం కృషి చేస్తా - భారీ ఎత్తున సభ్యత్వ నమోదు చేపట్టాలి**

**- పట్ట భద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డా. నరేందర్ రెడ్డి**



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రానున్న కరీంనగర్– నిజామాబాద్ – అదిలాబాద్ – మెదక్ పట్టభద్రుల ఎన్నికల్లో తనను గెలిపిస్తే నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం తో పాటు సేవకుడిలా పనిచేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో విస్తృతంగా పర్యటించారు. పలు ప్రైవేటు, పాఠశాలల తో పాటు జూనియర్ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న పట్టభద్రులతో సమావేశమాయ్యారు.రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు ప్రకటించాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 34 సంవత్సరాలు తాను విద్యారంగంలో విశిష్ట సేవలు అందించడం తో పాటు విద్యార్థులకు క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యను అందించడం జరిగిందని అన్నారు.విద్యారంగ సమస్యలపై తనకు పూర్తిస్థాయిలో అవగాహన ఉందని.. ఉద్యోగులు నిరుద్యోగులు పట్టభద్రులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నానని... రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు ఒకసారి అవకాశం కల్పిస్తే ఉద్యోగుల నిరుద్యోగుల పట్టభద్రుల సమస్యలపై కృషి చేస్తానని వెల్లడించారు.తనకు ఒకసారి అవకాశంకల్పించి ఆదారిస్తే విద్యారంగ సమస్యలపై మండలిలో గలమెత్తుతనని పునరుద్ఘాటించారు. పట్టభద్రుల ఓట్లతో గెలిచిన రాజకీయ నాయకులు వారి సమస్యలు గాలికి వదిలేసారని వారిని పట్టించుకోవడంలేదని. ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో నిరుద్యోగ సమస్య అధికంగా ఉందని నిరుద్యోగులంతా నిరాశ నిస్పహాలతో ఇబ్బందులు వేరుకుంటున్నారని.. డిగ్రీలు, పీజీ లు బీఈడీలు %ూంణ% లు చేసిన ఉద్యోగాలు రావడంలేదని 1998 డిఎస్సి వాళ్ళు కూడా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని వారి కోసం జాబ్ క్యాలెండర్ విడుదల చేయిస్తానని అన్నారు.తాను ఎమ్మెల్సీగా గెలిస్తే హెల్త్ కార్డుల మంజూరు కోసం కృషి చేస్తానని అన్నారు. ప్రైవేటు డిగ్రీ పీజీ కళాశాలల యజమానులు 3సంవత్సరాలనుండి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్ మెంటు బకాయలు విడుదల కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. విద్యాశాఖలో చాలా పోస్టులు ఖాళీగా ఉన్నాయని %వీజూ% డిప్యూటీ డిఈఓ లు ప్రమోషన్ల కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు.. విద్యారంగంలో అనేక మార్పులు చో టు చేసుకున్నాయని యూనివర్సిటీలో ఇంకా బ్లాక్ బోర్డులపైనే పాఠాలు చెబుతున్నారని ప్రతి ఒక్క ప్రొఫెసర్ కు ఒక ల్యాప్ టాప్ అవసరం ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ నవంబర్06 లోపు తమ ఓటును నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని పలు గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ రైతులు పంట దిగుబడులపైనే కాకుండా పండించిన ధాన్యంలో నాణ్యత పెంచడంపైన దృష్టి సారించాలని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం తిమ్మాపూర్ మండలంలోని కొత్తపల్లి, నల్లగొండ,మక్తపల్లి, పర్లపల్లి, అల్గునూరు గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. అనంతరం అమ్మకానికి తీసుకు వచ్చిన ధాన్యాన్ని డిజిటల్ కాంటాలో తూకం వేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, దిగుబడులు పెంచుకోవడం మంచిదేనని, అదే క్రమంలో పండించిన ఉత్పత్తుల్లో నాణ్యతను పెంచుకోవడం అంతే ముఖ్యమన్నారు. వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించడానికి ముందే ధాన్యంలో తాలు, మట్టి పెళ్లలు లేకుండా చూసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నాణ్యతను పట్టించుకోకుంటే నష్టపోవాల్సి వస్తుందని ఆయన రైతులు గుర్తు చేశారు. నాణ్యత విషయంలో రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. సన్న వడ్లలో దొడ్డు వడ్లు కలపడటం మంచి పద్ధతి కాదన్నారు. సన్నరకం వరి పండించే రైతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రూ500 రాయితీ ఇస్తోందన్నారు.ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, డీసీఎంఎస్ డైరెక్టర్ అలువాల కోటి, పోరండ్ల సింగిల్ విండో డైరెక్టర్ గోపు మల్లారెడ్డి,పార్టీ నాయకులు గోగూరి నర్సింహారెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, నోముల అనిల్, వీర చంద్రారెడ్డి, బుధారపు శ్రీనివాస్, ఎస్.కొండల్ రావు, జి.తిరుపతి, పెంట వినోద్, మార్క నర్సయ్య, కాసర్ల సంపత్, టి.రమేష్, పార్టీ నాయకులు జి.సంపత్ రెడ్డి, జ్యోతి,కొత్త శ్రీనివాస్, సింగం శ్రీనివాస్, కె.లక్ష్మీనారాయణ రెడ్డి,పోలు రమేష్, పోలు రాము,ఆసిఫ్ పాషా, రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.



**పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా కమీషనరేట్ పరేడ్ గ్రౌండ్ నందు ఓపెన్ హౌస్ కార్యక్రమం**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా కమీషనరేట్ పరేడ్ గ్రౌండ్ నందు మంగళవారంనాడు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి తెలి పారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ లోని పలు పాఠశాలలు, కళాశాల లకు చెందిన దాదాపు 1000 మంది విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. విద్యార్థుల సందర్శనార్థం పోలీసుశాఖలోని వివిధ విభాగాల పనితీరును తెలిపే విధంగా పరేడ్ గ్రౌండ్ నందు పలు స్టాల్ లను ఏర్పాటు చేశామన్నారు. వాటిల్లో పోలీసులు వాడే తుపాకుల ప్రదర్శన, పోలీసు జాగిలాల ప్రదర్శన, సైబర్ క్రైమ్, యాంటీ నార్కోటిక్ సెల్ , షీ టీమ్, ట్రాఫిక్ పోలీసుల పనితీరు, అల్లరి మూకలను చెదరగొట్టుటకు వాడే స్మోక్ గన్ లు , వజ్ర వాహనాలను, కమాండ్ కంట్రోల్ వాహనాలను ప్రదర్శన కొరకు ఉంచామని వాటన్నిటిపై విద్యార్థులకు అవగాహన కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (శాంతి భద్రతలు) ఎ. లక్ష్మీనారాయణ , అడిషనల్ డీసీపీ (ఏ ఆర్) అనోక్ జయ్ కుమార్ లతో పాటు ఏసీపీలు విజయ్ కుమార్ , మాధవి , నరేందర్ రిజర్వు ఇన్స్పెక్టర్లు రజినీకాంత్ , శ్రీధర్ రెడ్డి , కుమార స్వామి, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మాల్కాపూర్ లో యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్

**-కుక్కల సంతానం వృద్ధి చెందకుండా ఆపరేషన్లు**

**-పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**సూర్య- గోదావరిఖని:**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మల్కాపూర్ గ్రామ శివారులో యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సుప్రీం కోర్టు ఆదేశాలు, యానిమల్ బర్త్ కంట్రోల్ రూల్స్-2023 ప్రకారం యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ను హైదరాబాద్ కు చెందిన యానిమల్ వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కేంద్రంలో ఒక ఆపరేషన్ థియేటర్, 50 కుక్కలను ఉంచడానికి అవసరమైన బోన్లు ఉన్నాయని, రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో పచ్చదనం-స్వచ్ఛదనం కార్యక్రమం క్రింద గుర్తించిన కుక్కలను, వాటి సంతానం వృద్ధి చెందకుండా ఏరియా వారీగా పట్టుకొని, యానిమల్ బర్త్ కంట్రోల్ రూల్స్-2023 ప్రకారం కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసి, వారం రోజుల పాటు బర్త్ కంట్రోల్ సెంటర్ లో ఉంచి, ఆ తరువాత వాటిని పట్టుకున్న ప్రాంతాలలో విడిచిపెట్టడం జరుగుతుందని తెలిపారు. రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో గుర్తించిన దాదాపు 4000 వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు పూర్తి అయ్యేవరకు ఈ కార్యక్రమం నాలుగు నెలల పాటు కొనసాగుతుందని చెప్పారు. కేవలం రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోనే కాకుండా, చుట్టుప్రక్కల ప్రాంతాల నుండి కూడా కుక్కలను తీసుకువచ్చి వాటికి కూడా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసి, వారం రోజుల తరువాత విడిచిపెట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

# కరాటే పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపికైన కేరళ స్కూల్ విద్యార్థి



**సూర్య -కోరుట్ల**

పట్టణంలోని కేరళ హైస్కూల్లో చదువుతున్న అబ్దుల్ ముజీల్ అనే విద్యార్థిఆదివారం నిర్వహించిన ఎస్జీఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) వారు అండర్ 14 కరాటే సెలక్షన్ కం టోర్నమెంట్లో మొదటి బహుమతి సాధించి రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ కి సెలెక్ట్ అయ్యాడు .నవంబర్ 2న హైదరాబాదు లో జరగబోయే రాష్ట్ర స్థాయి టోర్నమెంట్లో పాల్గొనబోతు న్నందుకు పాఠశాల కరస్పాండెంట్ శ్రీ యం.ఎ.బారి, ప్రిన్సిపాల్ సెలిన్ బారీ,ఉపాధ్యాయ బృందం ,విద్యార్థినీ విద్యార్థులు ఆయనను అభినందించారు.

# అత్యాచారం చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

కలకత్తాలో జూనియర్ డాక్టర్ అభయ పై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఐఎఫ్టీయూ యూనియన్ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి బి.అశోక్, పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు జ్యోతి లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఐఎఫ్టీయూ జాతీయ కమిటీ పిలుపు మేరకు 8వ కాలనీలో ఐఎఫ్టీయూ, పీఓడబ్ల్యూ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. స్వతంత్ర భారత దేశంలో మహిళలు ఉన్నత విద్యల కోసం నగరాలకు వెళ్లి చదివే పరిస్థితి లేకుండా భయానక వాతావరణాన్ని దుర్మార్గులు సృష్టిస్తున్నారని వారు




అన్నారు. జూనియర్ డాక్టర్ అభయ ఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని పశ్చిమబెంగాల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కలకత్తా లాంటి పట్టణంలో ఒక ఉన్నత విద్య అభ్యసించే మహిళలకే రక్షణ లేకపోతే ఇక దేశంలో సామాన్యుల పరిస్థితి ఏమిటని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అశ్లీల సాహిత్యం, బూతు సినిమాలను నిషేధించి యువతను తప్పుడు ఆలోచనల ప్రభావం నుండి పాలకులు కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. మహిళా ముఖ్యమంత్రిగా మమతా బెనర్జీ ఈ విషయంలో కఠినంగా నిర్ణయం తీసుకొని, మహిళల పై ఇలాంటి సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయూ, పీఓడబ్ల్యూ నాయకులు ఈమేరీ, కుందారపు శారద, దుర్గం లక్ష్మి, పి.రాములు, శ్రీనివాస్, ఎం.లక్ష్మి, భాగ్యలక్ష్మి, రాయమల్లు, రాజశేఖర్, రాజేశ్వరి, రజిత, అనసూర్య, స్వరూప, రాజమణి, సదానందం, ప్రవీణ్, సంజీవ్, వినోద్, సతీష్, లక్ష్మి, పాల్గొన్నారు.

## స్వర్ణోత్సవ సభను విజయవంతం చేయండి

### - పి.డి.ఎస్.యు

**సూర్య, హుజురాబాద్:(1)**

ఈనెల 24వ తేదీ గురువారం హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో జరిగే 50 సంవత్సరాల సర్వోత్సవ సభను జయప్రదం చేయాలని పి.డి.ఎస్.యు ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కుతాడి రాణా ప్రతాప్ అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో జరిగే సభల విజయవంతం కై ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 50 ఏళ్ల పి.డి.ఎస్.యు ప్రస్థానంలో అనేక మంది విద్యార్థి రత్నాలు జెండా కోసం తమ ప్రాణాలు త్యాగం చేశారని అన్నారు. జార్జి రెడ్డి, జంపాల చంద్రశేఖర్, శ్రీపాద శ్రీహరి, కోలా శంకర్, చేరాలు, రంగవల్లి, స్నేహలత, మారోజు వీరన్న, మధుసూదన్, రాజు యాదవ్, యానాల వీరారెడ్డి, రమణయ్య, సాంబన్న లాంటి ఎందరో విద్యార్థుల కోసం పని చేశారని అన్నారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు నిరసనగా పోరాటం చేశారని అన్నారు. అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు జిల్లా ఉపాధ్యక్షులు కెంసారపు రవితేజ, నాయకులు కొయ్యడ బాబు, ఎండి. అస్లాం, శీను తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ జిల్లా బిజెపి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్రోల్మెంట్ ఇంచార్జ్ గా నరెడ్ల ప్రవీణ్ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



మార్చి 2025 లో జరగబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం కరీంనగర్ జిల్లా బిజెపి పట్టభద్రుల ఎన్రోల్మెంట్ ఇంచార్జ్ గా నరెడ్ల ప్రవీణ్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం రోజున బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి నియామకపు ప్రకటన చేశారు. హుజురాబాద్ మండలం చిన్న పాపయ్య పల్లి గ్రామానికి చెందిన నరెడ్ల ప్రవీణ్ రెడ్డి పది సంవత్సరాలు ఏబీవీపీ ఫుల్ టైమర్ గా, జాతీయ కార్యవర్గ సభ్యుడిగా తదనంతరం బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పని చేశారు.మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో మంచిర్యాల అసెంబ్లీ ప్రభారీగా, పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ పశ్చిమ అసెంబ్లీ ప్రభారీగా పని చేశారు.ఈ సందర్భంగా నరెడ్ల ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల కోసం పట్టభద్రుల ఎన్రోల్మెంట్ ఇన్చార్జిగా తనకు అవకాశం కల్పించిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్కి,బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి కి,బీజేపీ శ్రేణులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఎమ్మెల్సీ ఎన్నికల ల్లో పట్టభద్రుల ఎన్రోల్మెంట్ కోసం పూర్తి సమయం కేటాయించి పని చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## లేబర్ వెల్ఫేర్ సంక్షేమ బోర్డు సేవలను అందుబాటులోకి తేవాలి.

**సూర్య బోయినపల్లి.**



రాజన్న సిరిసిల్ల జిల్లాలో లేబర్ వెల్ఫేర్ బోర్డు సంక్షేమ సేవలు గత రెండు నెలల నుంచి సేవలు నిలుపుదల చేయడం పై జిల్లా భవన నిర్మాణం సంఘం సహాయ కార్యదర్శి గురజాల శ్రీధర్ మాట్లాడుతూ జిల్లాలోని భవనిర్మాణరంగం కార్మికులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు అని పేర్కొన్నారు. కొత్త లేబర్ కార్డులు కావచ్చు, రెన్యువల్, ప్రమాద బీమా సౌకర్యం అటువంటి క్లైములు ఇంకా అనేక సమస్యలు ఎదుర్కొంటున్న కూడా ఈ ప్రభుత్వం ఇప్పటివరకు అందులో జరుగుతున్న జాప్యం పై లేబర్ డిపార్ట్మెంట్ అధికారులు వివరణ ఇవ్వకపోవడం చాలా బాధాకరం.దీనివల్ల ఈ రంగంలో పని చేస్తున్నటువంటి అసంఘటిత కార్మికులు అనేక రకాల కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కాబట్టి ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన లేబర్ బోర్డ్ సేవలు వినియోగంలోకితీసుకురావాలని భవన నిర్మాణ రంగం జిల్లా సిఐటి యు కమిటీ ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరుగుతుంది.

## బీసీలకు అన్యాయం చేసే జీవో 29ని రద్దు చేయాలి

### - బిసి ఆజాది యూత్ ఫెడరేషన్

**సూర్య, హుజురాబాద్**

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన 29 జీవో తో బీసీల తో పాటు ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరుగుతుదని, వెంటనే దాన్ని రద్దు చేయాలని బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం హుజురాబాద్ లో ఆయన మాట్లాడుతూ ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ తో అడుగడుగున బీసీలకు అన్యాయం జరుగు తుదని, అగ్రకులాల జనాభా లెక్కలు లేనప్పుడు, అగ్రకులాల్లో ఉన్న పేదలను ఏ విధంగా గుర్తిస్తారని, ఐదు శాతం ఉన్న అగ్రవర్ణాలకు 10 శాతం రిజర్వేషన్లు కట్టబెట్టడం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. తెలంగాణలో జరుగుతున్న ప్రతి రిక్రూట్ మెంట్ లో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ వల్ల బీసీలకు అన్యాయం జరుగుతుందని, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అన్యాయంగా తీసుకొచ్చిన జీవో నెంబర్ 29 రద్దు చేయాలని, గ్రూప్ - 1 నియామకాల్లో బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టాలని అన్నారు. బీసీ లు మునుపటిలా లేరని, సంపూర్ణ చైతన్యంతో, ఐక్యమత్యంతో పోరాటాలు చేస్తామని అన్నారు. బీసీ లకు అన్యాయాలు జరిగితే ఉపేక్షించేది లేదని, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కుమ్మక్కై బీసీలకు నష్టం చేసే కార్యక్రమాలు చేస్తున్నాయని ఆయన అన్నారు. బీసీలు సంఘటిత శక్తిగా పోరాటం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బిసి ఆజాది యూత్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ చిలుకమారి శ్రీనివాస్, నాయకులు పంజాల రేవంత్, కూరపాటి రామచంద్రం, సాగర్, రుతిక్ పాల్గొన్నారు.

## దుర్గ సేవా సమితి అధ్యక్షుడు గా కొక్కెరమల్లేష్ యాదవ్

**సూర్య మల్యాల**

మండలంలోని మ్యాడంపల్లి గ్రామంలో మంగళవారం దుర్గా సేవ సమితి నూతన కార్యవర్గం కమిటీ నిర్వహించారు దుర్గా సేవాసమితి అధ్యక్షుడిగా కొక్కర మల్లేష్ యాదవ్ ఉపాధ్యక్షులుగా భాష వేణి విష్ణు సలహాదారులు రౌతు రవి వర్మ ముదుగంటి రాజు రెడ్డి ముదిగంటి రంగారెడ్డి మహేందర్ రంజిత్ కార్యదర్శిగా పోరెడ్డి రంజిత్ కోశాధికారి గుర్రం సురేష్ కార్యవర్గ సభ్యులుగా రాజు గుర్రాల సురేష్ మారుతి తరాల తిరుపతి దిండు సత్యం ఎన్నికయ్యారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## కన్న కొడుకుల నిరాదరణ

### - ఆర్డీవోను ఆశ్రయించిన వృద్ధురాలు

**సూర్య జగిత్యాల**

కన్న తల్లిననే కనికరం లేకుండా కన్న కొడుకులు గంగారాం,నర్సయ్యలు తనకు తిండి పెట్టకుండా,అనారోగ్యంతో బాధ పడుతున్న ప్పటికీ పట్టించుకోవడం లేదని జగిత్యాల రూరల్ మండలం వెల్దుర్తి గ్రామానికి చెందిన బోధనపు లక్ష్మీరాజు (64)అనే వృద్ధురాలు సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ సాయంతో జగిత్యాల ఆర్డీవో కార్యాలయంలో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు వృద్ధురాలి కొడుకులపై వయోవృద్ధుల రక్షణ,పోషణ చట్టం సెక్షన్ 2(బి),సెక్షన్ 4 (1)సెక్షన్ 24 ల కింద కేసు నమోదు చేసినట్లు ఆర్డీవో కార్యాలయ పరిపాలనాధికారి తఫజుల్ హుస్సేన్ తెలిపారు.వృద్ధురాలి వెంట సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ప్రతినిధులు వెల్ముల ప్రకాష్ రావు,గౌరిశెట్టి విష్వనాథం,నక్క ఇంద్రయ్య తదితరులున్నారు.

## పి ఆర్ టి యూ అధ్వర్యంలో కళాశాలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు

**సూర్య, ఇల్లంతకుంట**

కరీంనగర్ - మెదక్ - అదిలాబాద్ - నిజామాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగంగా ఇల్లంతకుంట మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓటర్ నమోదు నిమిత్తము మంగళవారం ఫామ్-19 అందజేశారు.పి ఆర్ టి యూ అధికారిక అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యూ మండల గౌరవ అధ్యక్షులు తూంకుంట మోహన్ రెడ్డి, మండల శాఖ అధ్యక్షులు ఐరెడ్డి ప్రదీప్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుర్రం సందీప్ రెడ్డి,తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్రోల్ మెంట్ ఇంచార్జీ గా ప్రవీణ్ రెడ్డి

**సూర్య, హుజురాబాద్**

త్వరలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం బిజెపి పార్టీ ఎన్రోల్ మెంట్ ఇంచార్జీ గా నరెడ్ల ప్రవీణ్ రెడ్డిని బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి నియమించారు. హుజురాబాద్ మండలం చిన్నపాపయ్య పల్లికి చెందిన ప్రవీణ్ రెడ్డి ఏబివిపి, బీజేవైఎం నాయకుడిగా పని చేశాడని, అసెంబ్లీ ఎన్నికల్లో మంచిర్యాల అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ పశ్చిమ అసెంబ్లీ ప్రభారీగా పని చేశారని కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నరెడ్ల ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కి, బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి కి, బిజెపి జిల్లా నాయకులకి ధన్యవాదాలు తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య, వీణవంక**

వీణవంక మండల కేంద్రానికి చెందిన గొట్టే భాగ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న యుప్ టీవీ అధినేత పాడి ఉదయ్ నందన్ రెడ్డి తన అనుచరుల ద్వారా రూ. 5,000 పంపగా మంగళవారం వారి చిత్రపటానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీణవంక మాజీ జడ్పీటీసీ దసారపు ప్రభాకర్, వెన్నంపల్లి నారాయణ, సమీండ్ల చిట్టి, ఓరెం సురేష్, భోగం శ్రీను, దసారపు లోకేష్, మధు, అశోక్, వంశీ, అశోక్, తోట్ల రాకేష్, తాళ్లపెల్లి కుమారస్వామి, ధనరాజ్ పాల్గొన్నారు.

## నిరుద్యోగ, ఉద్యోగుల సమస్యల సాధనకు కృషి

### - డాక్టర్ రాజ్ కుమార్

**సూర్య, హుజురాబాద్**

రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు అవకాశం కల్పించి గెలిపిస్తే నాలుగు నియోజకవర్గాల్లోని నిరుద్యోగులతో పాటు ఉద్యోగుల సమస్యల సాధనకు కృషి చేస్తానని టీజీఎఫ్ ఫౌండర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ బండారి రాజ్ కుమార్ అన్నారు. మంగళవారం హుజురాబాద్ లోని ప్రభుత్వ పాఠశాల ఆవరణ మైదానంలో వాకర్స్ తో ఆయన మాట్లాడుతూ పట్టభద్రులంతా విధిగా ఓటు నమోదు చేసుకోవాలని, ఓటు హక్కును కూడా సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు వరాల జల్లులు కురిపించిన పార్టీలు, ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటిని విస్మరించిదన్నారు. తనకు అవకాశం కల్పించి గెలిపిస్తే నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇప్పించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వాకర్స్ పాల్గొన్నారు.

## షీ-టీం పై విద్యార్థులకు అవగాహన.

**సూర్య, సెంటినరీ కాలనీ**




రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని వాణి పాఠశాలలో పే టీం పై అవగాహన కల్పించారు. రామగుండం సి.పి ఆదేశాల మేరకు, షి టీం ఇంచార్జ్ ఏఎస్ఐ మల్లన్న ఆధ్వర్యంలో సెంటనరీ కాలనీ లోని వాణి సెకండరీ స్కూల్ విద్యార్థులకు షీ-టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగి ంది. అందులో భాగంగా షీ-టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్ లైన్ మోసాలపై మరియు ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగు తుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్ లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో షీ టీం సిబ్బంది సురేష్, ప్రిన్సిపాల్ శ్రవణ్ కుమార్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ క్రీడలకు ఎంపికైన నల్లవెల్లి ఆనంది

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఒడిశా రాష్ట్రంలోని భువనేశ్వర్ లో ఈ నెల 25వ తేదీ నుంచి 29వ తేదీ వరకు జరుగుతున్న 39వ నేషనల్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలకు కమాన్పూర్ మండల కేంద్రానికి చెందిన నల్లవెల్లి భారతి-శంకర్ ల రెండవ కుమార్తె నల్లవెల్లి ఆనంది ఎంపికైంది. నల్లవెల్లి ఆనంది ఆదిలాబాద్ స్పోర్ట్స్ స్కూల్లో 10వ తరగతి చదువుతున్నది. ఈ సందర్భంగా కోచులు రమేష్, రవీందర్, కమాన్పూర్ పుర ప్రముఖులు నల్లవెల్లి ఆనంది ని అభినందించారు.

# మత్స్యకారుల సంక్షేమాన్ని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

## - ముదిరాజ్ మహాసభ

**సూర్య, హుజురాబాద్**

కులవృత్తులను ప్రోత్సహించాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం వారి ప్రయోజనాలను నిర్లక్ష్యం వహిస్తుండడంతో మత్స్యకారులు ఆర్థికంగా నష్టబోతున్నారని ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు కొలిపాక సమ్మయ్య అన్నారు. మంగళవారం హుజురాబాద్‌లో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం హాయాంలో ముదిరాజ్ సంక్షేమం కోసం చేప పిల్లలను ఉచితంగా అందజేశారని అన్నారు. కానీ ఆ ప్రభుత్వాన్ని విమర్శించిన కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం వారి సంక్షేమాన్ని విస్మరించినది అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో మత్స్యకారుల ఆర్థిక ఎదుగుదల ప్రశ్నార్థకమవుతుందని అని అన్నారు. జులై నెలలో చేయవలసిన ఉచిత చేపపిల్లల పంపిణీ అక్టోబర్ వచ్చిన జరగలేదని అన్నారు. జూలై నెల లో కావలసిన ఉచిత చేపపిల్లల పంపిణీ కార్యక్రమం అక్టోబర్ నెల వచ్చిన కానరావడం లేదని, రాష్టంలో అక్కడక్కడ పంపిణీ చేసిన అవి నాసిరకం చేపపిల్లలని



మత్స్య కారులు నిరాకరించి తిరిగి పంపడం జరుగుతుందని ఆయనఅన్నారు. ఉమ్మడి జిల్లా లో దాదాపు 2965 చెరువు లు వుండగా 610 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు ఉన్నా యని, గత సంవత్సరం బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ చెరువుల్లో 6.38 కోట్ల రూపాయల విలువైన 6.32 కోట్ల నాణ్యమైన చేప పిల్లలను పంపిణీ చేయగా తెలంగాణ వ్యాప్తంగా ప్రతి జిల్లాలో గరిష్టంగా 5 వేల టన్నుల చేపల ఉత్పత్తి జరిగి మత్స్య కారులు ఆర్థికంగా లాభ పడ్డారని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం సమయానికి చేప పిల్లల పంపిణీ చేయకుండా జాప్యం చేస్తూ మత్స్య కారుల ఆర్థిక అభివృద్ధిని విచ్చిన్నం చేస్తోందని ఆయన విమర్శించారు. దశాబ్దాలుగా మత్స్యకా రులు ఆర్థికంగా, రాజకీయంగా, విద్యా, ఉద్యోగ పరంగా వెనుకబడి ఉన్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మత్స్యకారులను చిన్న చూపు చూడకుండా చొరవ తీసుకుని తెలంగాణ వ్యాప్తంగా ఉన్న చెరువుల్లో నాణ్యమైన ఉచిత చేప పిల్లల పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్టంలో 9 ఏండ్లు మత్స్య కారులు నిండు చెరువుల్లో అమోఘమైన మత్స్య సంపదను చూశారని, ఇప్పుడున్న ప్రభుత్వం కూడా నాటి ప్రభుత్వంలా మత్స్యకారుల అభివృద్ధికి చర్యలు చేపడితే తప్ప మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి సాధ్యంకాదని ఆయన అన్నారు.

## సత్యం గౌడ్ కవిత సంకలనాన్ని ఆవిష్కరించిన కలెక్టర్

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణానికి చెందిన ప్రజాకవి, రచయిత, సామాజికవేత్త, మానవ విలువల పరిరక్షణ జాతీయ అధ్యక్షులు, తత్వవేత్త, ఆధ్యాత్మిక గురువు నాగుల సత్యం గౌడ్ పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాల సందర్భంగా రచించిన కవితా సంకలనంను మంగళవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలీసుల త్యాగాలు మరువలేనివని, వారి త్యాగాలను స్మరిస్తూ కవితలు రాయడం అభినందనీయమని అన్నారు. సత్యం గౌడ్ కవితల్లో పోలీసుల సేవలు కనబడుతున్నాయని ఈ సందర్భంగా ఆయనను ఆమె అభినందిం చారు. ఈ కార్యక్రమంలో రాములు, మార్క్ అనిల్ గౌడ్ ఉన్నారు.

## ఆరు గ్యారంటీలపై సాంస్కృతిక కళాకారుల ప్రదర్శన

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం నాగారం గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి పొత్తూరి రాజు కళా బృందం ఆధ్వర్యంలో అరుగ్యారంటీలపై మంగళవారం ప్రజలకు కళ ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. గ్రామంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరు కూడా గ్రామపంచా యతీ సిబ్బందికి తడి పొడి చెత్తను వేరువేరు చేసి గ్రామపంచా సిబ్బందికి అందించాలని అదేవిధంగా పరిసరాల పరిశు భ్రత,సీజనల్ వ్యాధుల పై చక్కని పాటల ద్వారా తెలియపర్చారు. సీజనల్ వ్యాధులు పట్ల ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తగా ఉండాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. స్వచ్ఛ దనం పచ్చదనంపై గ్రామ ప్రజలకు పాటల ద్వారా అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో వేములవాడ సాంస్కృతిక సారథి టీం లీడర్ పొత్తూరి రాజు. కళాకారులు గడ్డం దేవయ్య పూదూరు సంజీవ్, అంతర్పుల ఝాన్సీ, లావణ్య, కిన్నర శ్రీలత, అనుముల శిరీష, గ్రామ ప్రజలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థలపై నిఘా చేపట్టాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లాలోని విద్యా నిజం చేపట్టాలని కోరుతూ జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలకీ ఏబీవీపీ ఆధ్వర్యంలో ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్ వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో తరచు అనేక సంఘటనల వల్ల విద్యార్థులు వేధింపులకు గురవు తున్నారని, ఇలాంటి సంఘటనపైన కళాశాలలు, పాఠశాలాలు, గురుకుల విద్యాలయాల పైన నిఘా చేపట్టి వేధింపుల గురిచేసిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈ సంఘటనలకు డిఈఓ నిర్లక్ష్యమే కారణమని, డిఇఓ తన కార్యాలయం నుండి కదలకుండా, వాటిపై తనిఖీలు చేపట్టడం లేదని అన్నారు.గతంలో విద్యార్థుల సమస్య లపైన ఫిర్యాదు చేసిన డిఈఓ పట్టించుకోలేదని,పలు ప్రైవేట్ స్కూళ్ల నుండి డబ్బులు తీసుకున్నట్టు ఆరోపణలు ఉన్నాయని, అతనిపై దర్యాప్తు చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.జిల్లాలో ప్రభుత్వ పాఠశాల లో కనీస మౌలిక వసతులు లేక ఇబ్బందులకు గురవుతున్నారని,విద్యార్థుల సంఖ్యకు అనుకూలంగా టీచర్స్ లేరని టీచర్‌ల కొరత తీర్చాలని అన్నారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రతి స్కూల్,గురుకులల్లో,కళాశాలలో ఫిర్యాదుల బాక్స్‌లను ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా కన్వీనర్ రాజ రావు,లా ఫోరమ్ విభాగ్ కన్వీనర్ సమానపల్లి ప్రశాంత్,టౌన్ సెక్రటరీ ఎలాగందుల శ్రీనివాస్,పూజం కార్తీక్,నవీన్,మహేష్ పాల్గొన్నారు.

## నాథ్ బయోజెన్స్ ఇండియా వారి ఆధ్వర్యంలో పత్తి రైతులకు అవగాహన సదస్సు

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో నాథ్ బయోజెన్స్ ఇండియా లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో మంగళవారం రాణా-900 ప్రత్తి రకం పై రైతులకు అవగహనా సదస్సు నిర్వహించారు. రా ణా900 ప్రత్తి రకం సాసాల శ్రీనివాస్ రాణా 900 ప్రత్తి పంటను క్షేత్ర స్థాయిలో సందర్శించి రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డిప్యూటీ మేనేజర్ నాంపల్లి తిరుపతి మాట్లాడుతూ ఈ హైబ్రిడ్ పత్తి రాణాబి900 గులాబీ రంగు పురుగును రసం పీచు పురుగులను సమర్థవంతంగా తట్టుకొని పంట కాపుకు వస్తుందన్నారు. ఈ పత్తి పంట వేస్తే రైతులు అధిక దిగుబడి పొంది లాభాలు పొందవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఏ పాకాల శ్రీకాంత్ గౌడ్, మహేందర్, రైతులు, డీలర్లు పాల్గొన్నారు

## ఆకస్మిక తనఖీ

**సూర్య, చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూని యర్ కళాశాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంట ర్మీడియట్ విద్యాధికారి వై.శ్రీనివాస్ మంగళ వారం ఆకస్మిక తనిఖీ చేసారు. విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసి కళాశాలకి క్రమం తప్పకుండా రావాలని చక్కని క్రమశిక్షణతో ఉండాలని ప్రణాళిక బద్ధంగా చదవాలని ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలని చక్కటి భవిష్యత్తును నిర్మించుకోవాలని కళాశాలకి మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు తదనంతరం అధ్యాపక బృందంతో చక్కని ఫలితాలు సాధించడానికి కృషి చేయాలని ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని సూచించారు.తరగతుల వారిగా పరిశీలన చేశారు. కళాశాల రికార్డులను పరిశీలించారు. తమ వెంట అధ్యాపక బృందం ఉన్నారు.

## సిఐ తిరుమల్ గౌడ్ సన్మానించిన నాయకులు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ టౌన్ సిఐ జి తిరుమల్ గౌడ్‌ను మంగళవారం బిఆర్ఎస్ నాయ కులు తొగరు బిక్షపతి సన్మానించారు. ఈ సందర్బంగా పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సత్కరించారు. పేదలకు సేవలందించడంలో ముందు ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పెన్ష నర్ సంఘం జిల్లా అధ్యక్షులు చందపట్ల జనార్దన్, నాయకులు ఉప్పు శ్రీని వాస్ పటేల్, శ్రీనివాస్, చింతల ఓంరాజ్, ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

## యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ పట్టణ కన్వీనర్‌గా చంద్రశేఖర్

**సూర్య, హుజురాబాద్**



యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ హుజురాబాద్ పట్టణ కన్వీనర్‌గా హుజురాబాద్ పట్టణానికి చెందిన ఇప్పలపల్లి చంద్రశేఖర్‌ను నియమించినట్లు సంస్థ ఉమ్మడి జిల్లా కన్వీనర్ గూడూరు స్వామి రెడ్డి తెలి పారు. టౌన్ కమిటీ కో కన్వీనర్‌గా పశువుల స్వామి, టౌన్ సలహాదారునుగా కాగిత రాములు, మండల కమిటీ కన్వీనర్‌గా బెల్లి సతీష్, కో కన్వీనర్‌గా మొలుగురి మొగిల య్య, మండల కమిటీ సలహాదారులుగా బండ లక్ష్మారెడ్డి, నియోజకవర్గం కో కన్వీనర్‌గా కేదాసి శ్రీధర్, నియోజకవర్గ కో కన్వీనర్‌గా పోలెపాక విల్సన్, సలహాదారులుగా కంకణాల జనార్దన్ రెడ్డిలను నియమించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తులసి లక్ష్మణమూర్తి, సంధ్యాల వెంకన్న, గూడూరు చైతన్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదికలో పంట సాగు పై అవగాహన

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం పూడూరు గ్రామం అయిన రైతు వేది కలో ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ జరిగింది.ఈ సందర్భంగా వరి పంటలో తీసుకోవాల్సిన యాజ మాన్య పద్ధతులు, సస్య రక్షణ చర్యల గురించి వరి ధాన్యం కొనుగోలులో తీసుకోవాల్సిన నాణ్యత ప్రమాణాల గురించి పత్తి తీసే సమయంలో తీసు కోవాల్సిన జాగ్రత్తల గురించి శాస్త్రవేత్తలు రైతులకు వివరించారు. వరి పంట విత్తనోత్పత్తికి సంబంధించి ఇతర సందే హాలను శాస్త్రవేత్తలతో రైతు లు మాట్లాడి తెలుసుకున్నారు. ప్రతి మంగళ వారం జరిగే రైతు నేస్తం కార్యక్రమంలో రైతులు తమకున్న సందేహాలను నేరుగా శాస్త్రవేత్తలతో మా ట్లాడి తెలుసుకునే అవకాశం ఉంటుంది. మండలంలోని రైతులు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని ఎంఎవో జ్యోతి తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పర్లపల్లి జ్యోతి, ఏఈఓలు గ్రీష్మ, మంజుల, ప్రశాంత్, రైతులు పాల్గొన్నారు.

## బిసి ఆజాద్ యూత్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్‌గా శ్రీనివాస్

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన చిలకమరి శ్రీనివాస్‌ను బిసి ఆజాది యూత్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్‌గా నియమిం చినట్లు సంస్థ జాతీయ అధ్యక్షులు జక్కని సంజ య్ కుమార్ తెలిపారు. గత కొంత కాలంగా పద్మశాలీల ఐక్యత కోసం కృషి చేస్తున్న శ్రీనివాస్ కృషిని చూసి ఫెడరేషన్ జిల్లా కన్వీనర్‌గా తనను నియమించడం పట్ల చిలకమారి శ్రీనివాస్, సంజయ్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. బీసీల ఐక్యత కోసం కృషి చేస్తానని అన్నారు.

## సీజనల్ వ్యాదుల పట్ల ప్రజలకు అందుబాటులో ఉండాలి

### - జిల్లా వైద్యాధికారి సంయొద్దీన్

**సూర్య-కథలాపూర్**



సీజనల్ వ్యాదుల పట్ల గ్రామాల్లో వైద్యాధి కారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా వైద్యాధికారి సంయొద్దిన్ అన్నారు. మంగళవారం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను తనిఖీ చేశారు. ఎన్ సి డి, ఎన్ సి హెచ్ ప్రోగ్రాంకు సంబంధించిన రికార్డులను పరిశీలిం చారు. ఆనంతరం విలేఖరులతో మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తున్నమని తెలిపారు. ఆరోగ్య మహిళ పథకం కింద ఎనిమిది మహిళా వైద్యురాలు ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మహిళలకు సంబంధించిన అన్ని ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తు న్నమని అన్నారు. జిల్లాలోని నాలుగు పి హెచ్ సి అంబారిపేట, భీమారం, బీర్పూర్, ఎండపల్లి మండలాల్లో నూతన భవనాలకు ప్రభుత్వం టెండర్ లు పిలిచారని చెప్పారు.గ్రామాలలో ప్రజలకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటు వ్యాదులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వైద్యురాలు సింధు, ఆయుష్ వైద్యురాలు రజిత,హెల్త్ సూపర్ వైజర్ శ్రీధర్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## వెల్గటూర్ మండలనికి 108 వాహనం సమకూర్చండి

**సూర్య వెల్గటూర్**




వెల్గటూర్ మండలానికి 108 వాహనం సమకూర్చక పోవడంతో తరచుగా జరిగే ప్రమాదాల్లో గాయపడ్డ వ్యక్తులను తరలించేందుకు, గర్భిణి స్త్రీలకు అత్యవసర సేవలు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ధర్మారం,ధర్మపురి, గొల్లిపెల్లి,మండలాల్లో అత్యవసర సేవలు అందించడానికి108 వాహనాన్ని సమకూర్చి నప్పటికి వెల్గటూర్ మండలంలో 108 వాహనం కేటాయించక పోవడం వల్ల ప్రమాదాలు, జరిగినప్పుడు ప్రజలు ఇబ్బందులకు గురవుతు న్నారు. ఉమ్మడి మండలంలో 30 గ్రామాలకు పైబడి ఉండగా ప్రమాద సంఘటనలు చోటు చేసుకున్న తరుణంలో 108 వాహనం రావడానికి ఆలస్యం కావడంతో ప్రాణాలు సైతం పోయే పరిస్థితి నెలకొంది.ప్రమాద సంఘటనలు జరిగినప్పుడు మండల ప్రజలు దూరప్రాంతల నుంచి వచ్చే వాహనం మీద నమ్మకం పెట్టుకోకుండా ప్రయివేటు వాహనాలను ఆశ్రయిస్తూ ఆర్థికంగా నష్టపోవడం జరుగుతుంది.మండలానికి ఒక వాహనం కేటాయిస్తామని అప్పటి ప్రభుత్వం ప్రకటించినప్పటికి వెల్గటూర్ మండలనికి ఇప్పటి వరకు అత్యవసర సేవల నిమిత్తం వాహనం కేటాయించక పోవడం గమనార్హం. ఇప్పటికైనా ఇప్పుడు అధికారంలో ఉన్న ప్రభుత్వం గ్రామీణ పేద ప్రజలకు రోడ్డు ప్రమాదల అత్యవసర సేవలను అందించేందుకు వెంటనే108 వాహనాన్ని కేటాయించి ఆదుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# వ్యవసాయంలో రైతులు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

**- మామిడిపల్లి సొసైటీని, వ్యవసాయం క్షేత్రాన్ని సందర్శించిన జర్మనీ బృందం**
**- రైతులకు సాంకేతిక సాగుపై అవగాహన**




సూర్య కోనరావుపేట

రైతులు ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ, వాతావరణం లో వచ్చే మార్పుకు అనుగుణంగా పంట మార్పిడి చేయాలని జర్మనీ బృందం శాస్త్రవేత్తలు సూచించారు. రాజన్నసిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని మామిడిపల్లి గ్రామాన్ని జర్మనీ బృందంతో పాటు శాస్త్రవేత్తలు సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన వేదికలో రైతులతోసమావేశమయ్యారు. ఏసీఆర్ఎటి ప్రాజెక్టు క్రింద రైతులు పంట సాగు చేస్తూన్న తీరు, ఎలాంటి పద్ధతులు పాటిస్తూ పంటలను పండిస్తు దిగుబడి సాధిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.సాంకేతిక పరికరాలను ఎమైనా వినియోగిస్తున్నారా అంటూ రైతులను ప్రశ్నించి వారి అభిప్రాయాలను తీసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ వ్యవసాయంలో పంటలను మార్పిడి చేస్తూ, సాంకేతికతను అందిపుచ్చుకని సాగు చేయాలని సూచించారు. ఇప్పటికే ఆక్ట్ ప్రాజెక్టు క్రింద మామిడిపల్లి గ్రామంలో పలువురు రైతులు సాగుచేస్తున్నారని చెప్పారు. భవిష్యత్తులో వ్యవసాయాన్ని మరింత సస్యశామలం చేయాడానికై ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే ఇక్కడి రైతులు సాంకేతికతను అందిపుచ్చుకుంటున్న తీరును అభినందించారు. రాబోవు రోజుల్లో కూడా అధునూతన పద్దతులతో వ్యవసాయం చేసి, వారి దిగుబడి పెంపొందించేలా తగు చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించారు. రైతులతో కలిసి వ్యవసాయక్షేత్రాన్ని సందర్శించి ఆక్ట్ ప్రాజెక్టు క్రింద చేస్తున్న వ్యవసాయాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రఘు చలిగంటి, జాని మిస్టర్, జర్మనీ ఫెడరల్ మంత్రిత్వశాఖ మిస్టర్ మార్టిన్,అగ్రిహబ్ విజయ్, సేవ్స్ నుంచి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కృష్ణ, సోసైటీ చైర్మన్లు ముత్యాల కిషన్ రెడ్డి, రమేష్, రైతులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా మినుపాల ప్రకాష్ రావు

సూర్య సుల్తానాబాద్



సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ జెడ్పిటిసి మినుపాల స్వరూప భర్త మినుపాల ప్రకాష్ రావును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలుస్తోంది. 1992లో సుల్తానాబాద్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా రాజకీయ ప్రస్థానం ఆరంభించిన ప్రకాష్ రావు 1994లో సుద్దాల ప్రభుత్వ యుపిఎస్ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గా, 1995 లో సుద్దాల గ్రామ సర్పంచ్ గా పనిచేసారు. 2002 నుండి 2006 వరకు రెండు పర్యాయాలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా పని చేసి 2018 లో అప్పటి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చింతకుంట విజయ రమణారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరి మండలంలో పార్టీ పటిష్టతకు విజయ రమణారావు వెన్నంటి ఉన్న ప్రకాష్ రావు సతీమణి మినుపాల స్వరూప రాణి జెడ్పిటిసిగా భారీ మెజార్టీతో గెలుపొందారు. పెద్దపల్లి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా ఎన్నికైన ప్రకాష్ రావు కష్ట కాలంలో పార్టీకి అండగా ఉంటూ నిత్యం కార్యకర్తలతో మమేకమై పనిచేస్తూ, తన వాగ్దాటితో అప్పటి అధికార బీఆర్ఎస్ పార్టీ ప్రజా వ్యతిరేక చర్యలను ఎండగట్టడంలో ప్రకాష్ రావు గుర్తింపు తెచ్చుకున్నారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు ప్రకాష్ రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ గడ్డం వంశీకృష్ణ, రామగుండం ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఠాకూర్ మక్కాన్ సింగ్, ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు, మండల పార్టీ నాయకులకు ప్రకాష్ రావు కృతజ్ఞతలు తెలిపారు.

## లంబాడీల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా కొమురం భీం 123వ జయంతి వేడుకలు

సూర్య కోనరావుపేట



కోనరావుపేట మండలం నిమ్మ పల్లి గ్రామంలోని కొమరం భీమ్ 123 జయంతిని లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర ఇంచార్జ్ బాణో త్ నరేష్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కొమురం భీమ్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించా రు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గిరిజన ప్రజల జీవితాలలో వెలుగులు నింపిన మహా నాయకుడు కొమురంభీమ్ జల్, జంగల్, జమీన్ అనే నినాదాలతో యావత్ గిరిజన సమాజానికి చైతన్యం పరిచాడని పేర్కొ న్నారు.గిరిజనలు అడవులలో తమ పశువులను మేపుకు నేందుకు బంచే రాయి పన్ను, కలప తెచ్చుకుంటే దుంప పట్టి, ఇంకా గర్ పట్టి, నాగర్ పట్టి, పసల్ పట్టి వంటి పన్నులను గిరిజన పై మోపి అనేక ఇబ్బందులకు గురి చేసింది నిజాం ప్రభుత్వం రాష్ట్రంలో ఇంకా చాలా ప్రాంతాల్లో పోడు సమస్య ఉందని, వేలమంది మీద కేసులు మూడు కేసులు పోడు భూముల కు సంబంధించిన కేసులు ఉన్నాయి. ప్రభుత్వం కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా ఇంచార్జ్ రాజు నాయక్, గిరిజన నాయకులు వల్య నాయక్ రాజు నాయక్ మోహన్ నాయక్ కిషన్ నాయక్ సాగర్ నాయక్ మోహన్ పాల్గొన్నారు.

## సిఎం చిత్ర పటానికి క్షీరాభిషేకం

సూర్య. ఇల్లంతకుంట



మండల కేంద్రంలో సిఎం రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ల చిత్ర పటాలకు మండల ఎస్సి సెల్ కాంగ్రెస్ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మచ్చ రాజేశం ఆధ్వర్యంలో మంగళవారం క్షీరాభిషేకం చేశారు. సిఎం రేవంత్ రెడ్డి ఉస్మానియా యూన్వర్శిటికి (దళిత బిడ్డ) ఉప కులపతిగా కూమార్‌ను నియమించడం పట్ల, దళితులకు ప్రధాన్యం ఇవ్వడం పట్ల రేవంత్ రెడ్డి, బట్టి విక్రమార్క లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి, ఏఎంసి వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అంతగిరి వినయ్ కుమార్, మండల ఎస్సి సెల్ కాంగ్రెస్ నాయకులు బదుగు లింగం, కొట్టపెల్లి బాబు, జమాల్, వీరేశం,మామిడి హారీష్, దేవదాసు, వివిధ గ్రామాల నాయకులు వున్నారు.

## పాఠశాలల అభివృద్ధిలో ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణ కీలకం

సూర్య గంభీరావుపేట



ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణ కీలకమని గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షురాలు జోగినిపల్లి అనురాధ, ప్రధాన కార్యదర్శిమోతిలాల్ మండల అధ్యక్షుడు రామారావులు అన్నారు. మంగళవారం రోజున మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఉపాధ్యాయుల పనితీరు విద్యార్థుల పురోగతిని అంచనా వేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల సామాజిక స్థితిగతులపై ప్రధానోపాధ్యాయులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రధానోపాధ్యాయులు సమర్థవంతంగా ప్రతి కార్యక్రమాన్ని నిర్వర్తించడంతోపాటు నిరంతర పర్యవేక్షణ సమీక్ష అభ్యున్నతికి దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. ప్రధానోపాధ్యాయుల ప్రథమ కర్తవ్యం ప్రభుత్వ బడులను సమాజంలో అగ్రగామిగా నిలపడమేనని తెలిపారు. విద్యార్థుల అభివృద్ధి వృత్తిపరమైన సమస్యలు విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడం అదనపు తరగతులు నిర్వహించడం ఉపాధ్యాయుల తల్లిదండ్రులతో సమన్వయం కుదుర్చుకోవడం విద్యార్థులలో నైపుణ్యాలు అభివృద్ధి చేయడం వంటి అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ప్రధానోపాధ్యాయులు సంటి గంగారం, మంచికట్ల శ్రీనివాస్, బాల ఎల్లయ్యలతో పాటు పలువురు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు చలో సిరిసిల్లకు మాదిగ ఆత్మ గౌరవ సభకు భారీగా తరలిరావాలి

సూర్య. ఇల్లంతకుంట



నేడు(బుధవారం)రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్వహించతల పెట్టిన మాదిగ, మాదిగ ఉప కులాల ఆత్మ గౌరవ సభకు భారీగా తరలిరావాలని ఐక్య వేదిక జిల్లా కో కన్వీనర్ గుండ్రెడ్డి రాజు కోరారు.ఎం ఆర్ పి ఏస్ వ్యవస్థపాక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ రానున్నట్లు, మాదిగ, ఉప కులాలు అధిక సంఖ్యలో పాల్గొని సభ ను విజయవంతం చేయాలని మండల ఎం ఆర్ పి ఏస్ అధ్యక్షులు కాసుపాక శంకర్ కోరారు. మంగళవారం మండలంలోని సోమారంపేట, రేపాక, సిరికొండ, ఆయా గ్రామాల్లో పోస్టర్స్‌ను అవిష్కరిస్తూ, ప్రచారం నిర్వహించినట్లు వివరించారు.జిల్లా, మండల నాయకులు ర్యాగటి దేవదాసు మాదిగ,సావనపెల్లి రాకేష్ మాదిగ పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి

**- ట్రాఫిక్ ఏసిపి నరసింహులు**

సూర్య-పెద్దపల్లి రూరల్



ప్రతిఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ ఏసిపి నరసింహులు అన్నారు. మదర్ తెరిసా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఏసీపీ మాట్లాడారు. రోడ్డుపై ద్విచక్రవాహనంతో మితిమీరిన వేగంగా వెళ్లవద్దని అన్నారు. విద్యార్థులకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ అనిల్ కుమార్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ తోడుపునూరి శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్ వాడి కేంద్రములో కుళ్లిపోయిన కోడిగుడ్లు

సూర్య ముస్తాబాద్



ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో 5వ అంగన్వాడి కేంద్రంలో పిల్లలు,గర్భిణులు తినే కోడిగుడ్లలో పురుగులు రావడం కలకలం రేపింది. పోతుగల్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి మంగళవారం అంగన్వాడికి వెళ్లి కోడిగుడ్లను తీసుకువచ్చిన అనంతరం ఒక్కసారిగా వాటిని చూసి కంగు తిన్నాడు.కోడిగుడ్లు కుళ్ళి వాటిలో నుండి పురుగులు బయటికి రావడం గమనించి వెంటనే అంగన్వాడి టీచర్‌లను నిలదీయడంతో వారు వెంటనే వాటిని పడేయడం జరిగిందని బాధితుడు తెలిపాడు. గ్రామస్తులు కోల కృష్ణ తదితరుల ద్వారా పై అధికారిణి అంజలికి విషయం తెలియజేయగా, కుళ్ళిన గుడ్లు రావడం పై ఆరా తీసి గుడ్ల ఏజెన్సీ పై తగు చర్యలు తీసుకుంటామని అంజలి తెలిపారు. మండలములో ప్రతి గ్రామ గ్రామాన ఎప్పటికప్పుడు అంగన్ వాడి కేంద్రాలలో అధికారులు తనిఖీలు నిర్వహించాలని స్థానికులు అంటున్నారు.

## ఘనంగా కొమురం భీమ్ జయంతి వేడుకలు

సూర్య-పెద్దపల్లి రూరల్



మండలంలోని పెద్ద బొంకూర్ గ్రామంలో మిట్టపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొమురం భీమ్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలు వేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తగరం మల్లయ్య, మిట్టపల్లి నారాయణ, తిరుపతి గౌడ్, అవునూరి రాజయ్య, న్యాత మదునయ్య, తోటపల్లి రాజేశం, కలవేన సదానందం, ఎనగందుల శ్రీనివాస్, సీపెళ్ళి సాయి, గజ్జెల శ్రీధర్, శ్రావణ్,పిల్లలమర్రి సాకేత్,శ్రీనివాస్ తదితరలు పాల్గొన్నారు.

## విప్లవకారుడు కొమరం భీమ్ జయంతి వేడుకలు

సూర్య సిరిసిల్ల టౌన్



భారత రాష్ట్ర సమితి పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యాలయం తెలంగాణ భవన్‌లో ప్రముఖ విప్లవకారుడు కీర్తిశేషులు కొమరం భీమ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళాచక్రపాణి,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుడూరి ప్రవీణ్,సిరిసిల్ల శాఖ అధ్యక్షులు జిందం చక్రపాణి,జడ్పీ మాజీ చైర్పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి,కౌన్సిలర్ సభ్యులు అన్నారం శ్రీనివాస్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గజబింకర్ రాజన్న,కుంభాల మల్లారెడ్డి,కోడి అంతయ్య, విజయేందర్ రెడ్డి,కంచర్ల రవి గౌడ,గుగ్గిళ్ళ అజయ్ గౌడ్ పాల్గొని కొమరం భీమ్ కు ఘన నివాళులు అర్పించారు.

## ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ లో శిక్షణకు కోట

సూర్య, సెంటినరీ కాలనీ



సింగరేణి సంస్థ లోని డెలిగేట్స్ ట్రైనింగ్ కొరకు ఆర్జీ-3 ఏరియా నుంచి ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాకు వెళ్లారు. సింగరేణి సంస్థలో సీక్రెట్ బ్యాలెట్ ద్వారా గెలిచినటువంటి యూనియన్ల ఏరియా ప్రతినిధులకు, సింగరేణి సంస్థలో సేఫ్టీ, అడ్మినిస్ట్రేషన్ మరియు వివిధ అంశాలకు సంబంధించి ట్రైనింగ్ నిమిత్తం సింగరేణి యాజమాన్యం ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా(ఇ ఎస్ సి ఐ) గచ్చిబౌలి హైదరాబాద్ లో ఏర్పాటు చేయడం జరిగింది. ఆర్జీ-3 ఏరియాలో గెలిచినటువంటి ఐఎన్టియుసి యూనియన్ ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి ని ఐఎన్టియుసి జనరల్ సెక్రటరీ, మినిమం వేజ్ బోర్డు కమిటీ చైర్మన్ బి.జనక్ ప్రసాద్ పంపియడం జరిగింది. ఐఎన్టియుసి యూనియన్ గెలిచిన ఆరు ఏరియా లో వైస్ ప్రెసిడెంట్ లకు మరియు యూనియన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కాంపెల్లి సమ్మయ్యని, జనరల్ సెక్రటరీ త్యాగరాజన్ ని కూడా ట్రైనింగ్ కి పంపించడం జరిగింది.

# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం

**అక్టోబరు 7 - అక్టోబరు 13**

- ఖలిస్థాన్ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జార్ హత్య కేసుకు సంబంధించిన దర్యాప్తులో భారత రాయబారులపై కెనడా అభియోగాలు మోపింది. ఒట్టావాలోని భారత హైకమిషనర్, ఇతర దౌత్య అధికారులను ఈ కేసులో 'ఆసక్తి ఉన్న వ్యక్తులు'గా ఆరోపించింది. కెనడాలోని భారత హైకమిషనర్ సంజయ్ కుమార్ వర్మ, ఇతర దౌత్యవేత్తలు, అధికారులపై నిరాధారమైన ఆరోపణలు ఆమోద యోగ్యం కాదని భారత్ పేర్కొంది. ఈ పరిణామాల నేపథ్యంలో భారత్ కెనడాలోని భారత రాయబారులను వెనక్కి పిలిపించింది.
- ఉత్తరగాజాపై ఇజ్రాయెల్ చేసిన దాడుల్లో పలు గృహాలు ధ్వంసమయ్యాయని, 87 మంది ప్రజలు మరణించడమో, గల్లంతు కావడమో జరిగిందని పాలస్తీనా ఆరోగ్య శాఖ తెలిపింది.
- చైనా తైవాన్ పైయుద్ధ చేసేందుకు సిద్ధమవుతున్నది. తైవాన్ చుట్టూ పెద్ద ఎత్తున సైనిక విన్యాసాలు చేపడుతూ, ఆ దేశాన్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నది. దీంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తత పతాక స్థాయికి చేరుకుంది. యుద్ధానికి సిద్ధంగా ఉండాలంటూ తమ దేశ సైనికులకు చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ పిలుపునిచ్చారు.
- సిసేరియా పట్టణంలో ఉన్న ఇజ్రాయిల్ ప్రధాని బెంజిమన్ నెతాన్యహూ ఇంటిపై డ్రోన్ దాడి జరిగింది.
- రష్యా, ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాకు సహాయంగా ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ తన సైనిక బలగాలను పంపారని దక్షిణకొరియా నిఘా సంస్థ పేర్కొంది.
- ఇజ్రాయెల్ దాడిలో హమాస్ చీఫ్ యహ్యా సిన్వార్ మృతిచెందారు.
- తమ దేశంలోకి అక్రమంగా చొరబడటానికి ప్రయత్నించిన అఫ్గానిస్థాన్‌కు చెందిన 250 మంది పౌరులను ఇరాన్ సరిహద్దు భద్రతా దళాలు హతమార్చాయి.
- ఉద్రిక్తతల నేపథ్యంలో ఉత్తర కొరియా దక్షిణ కొరియాతో అనుసంధానం చేసే తమ సరిహద్దులోని రోడ్డు, రైల్వే మార్గాలను పేల్చేసింది.

## రాష్ట్రీయం

**అక్టోబరు 7 - అక్టోబరు 13**

- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర మహిళలకు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని ప్రారంభించనున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు.
- ఏపీ ప్రభుత్వం విశాఖలో శారదా పీఠానికి గత వైసీపీ ప్రభుత్వం కేటాయించిన భూమిని వెనక్కి తీసుకోవాలని నిర్ణయించింది.
- దక్షిణ మధ్య రైల్వే జోన్ ఆధ్వర్యంలో అమృత్‌భారత్ స్టేషన్ స్కీమ్‌లో భాగంగా తెలంగాణలో 38 స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నారు
- ఇథియోపియా రాజధాని అడిస్ అబాబ వేదికగా జరిగిన ఐటీఎఫ్ జూనియర్ టెన్నిస్ టోర్నీలో భారత యువ ప్లేయర్ ఓరుగంటి హర్షకార్తీక విజయం సాధించింది.





**క్రీడలు**

- బెంగళూరు టెస్టులో న్యూజిలాండ్ 8 వికెట్ల తేడాతో భారత్‌పై ఘన విజయం సాధించింది. 36 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత భారత్‌లో భారత్‌పై టెస్టుల్లో చారిత్రక విజయం సాధించింది.
- మహిళల టీ20 ప్రపంచ కప్‌లో న్యూజిలాండ్ జట్టు ఫైనల్లో 32 పరుగులతో దక్షిణాఫ్రికాపై ఘన విజయం సాధించింది.

## జాతీయం

**అక్టోబరు 7 - అక్టోబరు 13**

- జమ్ముకశ్మీర్ నూతన ముఖ్యమంత్రిగా నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఒమర్ అబ్దుల్లా ప్రమాణ స్వీకారం చేశారు.
- జమ్ము కశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తూ సీఎం ఒమర్ అబ్దుల్లా నేతృత్వంలోని మంత్రివర్గం చేసిన తీర్మానానికి లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఆమోదం తెలిపారు.
- జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో ముగ్గురు వలస కార్మికులు మృతి చెందారు.
- జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సీడబ్ల్యూ) నూతన చైర్‌పర్సన్‌గా విజయ కిశోర్ రహత్కర్ నియమితులయ్యారు.
- సుప్రీంకోర్టు ప్రజాకోర్టుగా ఉండాలని, దానిని భవిష్యత్తు కోసం కాపాడుకోవాలని భారత ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ) డీవై చంద్రచూడ్ అన్నారు
- ఉద్యోగ రాజ్య బీమా(ఈఎస్ఐ)ను ఆయుష్మాన్ భారత్ పీఎం-జేఏవైలో కలపాలని ఈఎస్ఐసీ వైద్య ప్రయోజన మండలి నిర్ణయించింది.
- యూఎస్, యూకే, ఈయూకు చెందిన శాశ్వత నివాస కార్డులు (పీఆర్‌సీ) లేదా వీసాలు కలిగిన భారతీయులకు యూఏ ఈ 14 రోజుల వీసా ఆన్ అరైవల్ (ఎయిర్ పోర్ట్‌లోనే వీసా జారీ చేయడం) విధానాన్ని ప్రారంభించింది. సుమారు 35 లక్షల మంది భారతీయులు నివసిస్తున్న యూఏఈ-భారత్ మధ్య పెరుగుతున్న భాగస్వామ్యంలో భాగంగా యూఏఈ ఈ నిర్ణయం తీసుకుంది.




- బాల్య వివాహాల నిరోధక చట్టాన్ని సమర్థంగా అమలు చేయడానికి సుప్రీం కోర్టు మార్గదర్శకాలను విడుదల చేసింది. పర్సనల్ లాతో సంబంధం లేకుండా దీనిని అమలు చేయాలని పేర్కొంది.
- రైలు టికెట్ల అడ్వాన్స్ బుకింగ్‌ను 120 రోజుల నుంచి 60 రోజులకు కుదిస్తూ రైల్వే బోర్డు నిర్ణయం తీసుకుంది. నవంబరు 1 నుంచి ఇది అమలులోకి వస్తుంది.
- హర్యానా ముఖ్యమంత్రిగా వరుసగా రెండోసారి ఓబీసీ నేత నాయబ్ సింగ్ సైనీ ప్రమాణ స్వీకారం చేశారు.
- పౌరసత్వ చట్టం 1955లోని సెక్షన్‌ఏ రాజ్యాంగబద్ధతను సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం సమర్థించింది.
- బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాతో పాటు 45 మందిపై బంగ్లాదేశ్ ఇంటర్నేషన్ క్రైమ్ ట్రైబ్యునల్ అరెస్ట్ వారెంట్లు జారీ చేసింది.
- ప్రపంచంలోనే అతి చిన్న వాషింగ్ మెషీన్‌ను తయారుచేసిన భారతీయుడు సెబిన్ సాజి గిన్నిస్ బుక్‌లో చోటు సంపాదించాడు.
- సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా (సీజేఐ) జస్టిస్ సంజీవ్ ఖన్నా నియమితులవుతారు.
- ప్రపంచ షూటింగ్ వరల్డ్‌కప్‌లో సోనమ్ ఉత్తమ్ మస్కర్.. సిల్వర్ మెడల్ గెలిచింది. మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఈవెంట్
- ఇకపై సుప్రీంకోర్టులో విచారణకు వచ్చే అన్ని కేసులూ ప్రత్యక్ష ప్రసారంచేస్తారు.
- జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాకు ప్రధాని నరేంద్రమోదీ శుభాకాంక్షలు తెలియజేశారు.
- విదేవింగ మంత్రి జైశంకర్ పాకిస్తాన్‌లో పర్యటించారు. ఉగ్రవాదాన్ని నిర్మూలించకుండా రెండు దేశాల మధ్య సహకారం కుదరదు అని ఆయన తెలిపారు.

# విద్య, ఉద్యోగ సమాచారం



### డీఎస్సీకు ఉచిత శిక్షణ

ఆంధ్రప్రదేశ్‌లో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల నేపథ్యంలో ఉపాధ్యాయ నియామక పరీక్ష 2024 ఉచిత శిక్షణకు గాను సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖలు డీఎస్సీ ఉచిత శిక్షణకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నాయి. ఈ ఉచిత శిక్షణకు ఎంపికైన అభ్యర్థులకు శిక్షణతో పాటు ఉచిత భోజనం, వసతి సౌకర్యాలను ప్రభుత్వ కల్పిస్తుంది. అనుభవజ్ఞులైన బోధనా సిబ్బందితో ఆయా జిల్లాల్లో 3 నెలల పాటు తరగతులు నిర్వహిస్తారు. అర్హులైన ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు జ్ఞానభూమి వెబ్‌సైట్ ద్వారా ( https//jnanabhumi.ap.gov.in)ఆన్‌లైన్ లో అప్లయ్ చేసుకోవాలి.

**వివరాలు :**

**అర్హత:** ఎస్‌జీటీ కోచింగ్‌కు ఇంటర్, డీఈడీ, టెట్, స్కూల్ అసిస్టెంట్ కోచింగ్‌కు డిగ్రీ, బీఈడీ, టెట్ ఉత్తీర్ణులై ఉండాలి. అభ్యర్థుల వార్షికాదాయం రూ.2.5 లక్షల లోపు ఉండాలి.

**ఎంపిక ప్రక్రియ:** స్క్రీనింగ్ టెస్ట్, టెట్ స్కోర్, ధ్రువపత్రాల పరిశీలన ఆధారంగా ఎంపిక చేస్తారు. రాత పరీక్షకు 85 శాతం, టెట్ స్కోరుకు 15 శాతం వెయిటేజీ ఉంటుంది.

**ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ:** అక్టోబర్ 25, 2024 ఇతర వివరాలకు జ్ఞానభూమి వెబ్‌సైట్ చూడండి.

### దరఖాస్తుల గడువు పొడిగింపు

విదేశాల్లో ఉన్నత చదువులకు ఉపకార వేతనాల కోసం ఉద్దేశించిన అంబేద్కర్ విదేశీ విద్యానిధి పథకం ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ గడువును పొడిగించారు. అర్హులైన ఎస్సీ విద్యార్థులు ఈ నెల 29 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. వివరాలకు https:// talanganaepass. cgg.gov.in% వెబ్‌సైట్ చూడండి.

### ఫ్రీ సాథీ పోర్టల్ 2024

ఐఐటీ జేఈఈ, నీట్, బ్యాంకింగ్, ఎస్ఎస్‌సీ తదితర పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులకు ఉచిత కోచింగ్ ఇచ్చేందుకు వీలుగా ఎన్‌సీఈఆర్‌టీ తాజాగా 'ఫ్రీ సాథీ పోర్టల్ 2024' ను ప్రారంభించింది. నాణ్యమైన విద్యను అందరికీ అందుబాటులోకి తెచ్చే లక్ష్యంతో ఈ పోర్టల్‌లో వివిధ పోటీ పరీక్షలకు సంబంధించి వీడియో పాఠాలు, మాక్ టెస్టులు, నిపుణుల గైడెన్స్ అందుబాటులో ఉంటాయి. అన్ని వర్గాల వారికీ అందుబాటులో ఉండే విధంగా వివిధ భాషల్లో వీటిని ఎన్‌సీఈఆర్‌టీ అందుబాటు లోకి తెచ్చింది.




### టెట్ రెస్పాన్స్ షీట్లు

ఆంధ్రప్రదేశ్ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) జులై 2024 పరీక్షలు ముగిశాయి. అన్ని పరీక్షల ప్రశ్నపత్రాలు, ప్రిలిమినరీ 'కీ'లతోపాటు రెస్పాన్స్ షీట్లను పాఠశాల విద్యాశాఖ విడుదల చేసింది. అక్టోబర్ 3వ తేదీన ప్రారంభమైన టెట్ పరీక్షలు అక్టోబర్ 21వ తేదీతో ముగిశాయి. ఈ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా 4,27,300 మంది అభ్యర్థులు హాజరయ్యారు. టెట్ పరీక్షల తుది ఆన్సర్ కీ అక్టోబర్ 27వ తేదీన విడుదల అవుతుంది. నవంబర్ 2న ఫలితాలను ప్రకటిస్తారు. నవంబర్ 3వ తేదీన మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తారు.

### ఇంటర్మీడియట్ పరీక్షల ఫీజు గడువు నవంబరు 11

ఆంధ్రప్రదేశ్‌లోని జూనియర్ కాలేజీల్లో 2024-25 విద్యాసంవత్సరానికి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు అక్టోబరు 21 నుంచి నవంబరు 11 వరకు ఫీజు చెల్లించాలి. రూ.100 ఆలస్య రుసుముతో నవంబరు 12 నుంచి 20 వరకు ఫీజు చెల్లించ వచ్చు. మొదటి లేదా రెండో ఏడాది చదివే విద్యార్థులు జనరల్ థియరీ సబ్జెక్టులకు రూ. 600, సెకండ్ ఇయర్ ప్రాక్టికల్ పరీక్షలకు రూ. 275, బ్రిడ్జి కోర్సు సబ్జెక్టులకు రూ. 165 చొప్పున ఫీజు చెల్లించాలి. మొదటి, రెండో ఏడాదికి కలిపి థియరీ పరీక్షలకు రూ. 1200 చెల్లిం చాలి. హాజరు మినహాయింపు కోరేవారు ప్రైవేటు అభ్యర్థులుగా పరీక్షలు రాసేందుకు అవకాశం ఉంటుంది, వీరు నవంబరు 15వ తేదీలోపు రూ. 1500 ఫీజు చెల్లించాలి.

### కానిస్టేబుళ్ల నియామక ప్రక్రియ త్వరలో....

'ఏపీ కానిస్టేబుళ్ల నియామక ప్రక్రియ త్వరలో పునఃప్రారంభిస్తామని డీజీపీ ద్వారకా తిరుమలరావు చెప్పారు. రాష్ట్రంలో గత కొంతకాలంగా నిలిచిపోయిన 6 వేలకు పైగా కానిస్టేబుల్ ఉద్యోగాల నియామక ప్రక్రియ పై న్యాయసలహా తీసుకుని త్వరలోనే ఈ ప్రక్రియను పునఃప్రారంభిస్తారు. దేహదారుఢ్య, శారీరక సామర్థ్య, తుది రాతపరీక్షల నిర్వహణకు సంబంధించిన ఎంపిక ప్రక్రియను మొత్తం 180 రోజుల్లోగా పూర్తి చేస్తారు.

### డీఈఈసెట్ వెబ్ ఆప్షన్లు

తెలంగాణ రాష్ట్రంలో డీఎడ్ కోర్సుల్లో చేరేందుకు అక్టోబర్ 23 నుంచి 26వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవాలి. అక్టోబర్ 30న వీరికి సీట్లు కేటాయిస్తారు. అగ్నిమాపక శాఖ ఎన్‌వోసీ సమర్పించని 7 ప్రైవేట్ డీఈడీ కాలేజీలకు ఎస్‌సీఈఆర్‌టీ అధికారులు ఈ విద్యాసంవత్సరం అనుమతి నిరాకరించారు.

### టీజీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు ప్రారంభం

తెలంగాణలో టీజీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు అక్టోబరు 21వ తేదీ నుంచీ 27వ తేదీ వరకు జరుగుతాయి. తొలిరోజు పరీక్షకు మొత్తం 31,383 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఒక్క నిమిషం నిబంధన అమలు చేయడంతో మొదటి రోజు జరిగిన పరీక్షకు పలువురు అభ్యర్థులు దూరమయ్యారు. పరీక్షలను వాయిదా వేయాలంటూ పలువురు ఆందోళనలు చేస్తున్న నేపథ్యంలో కేంద్రాల వద్ద పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు.